File Copy
Dept. of Information and Public Relation, Hyd. A. P.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 35 - :: - హైదరాబాద్ మంగళవారం 6-2-1962 - :: - 4 పేజీలు 7 నయాపైసలు

భారత దేశానికి మిడుతల ప్రమాదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

పశ్చిమ పాకిస్తాన్, భారత దేశాలకు ఫిబ్రవరి మార్చినెలల్లో మిడుతల ప్రమాదం సంభవించవచ్చునని లండన్‌లోని ఎడారి మిడుతల సమాచార కేంద్రం ప్రకటించినది. ఏప్రిల్, మే నెలల్లో ఇరాన్, మధ్యప్రాచ్యముల నుంచి మిడుతలు ఇంకా ఎక్కువగా వచ్చేసూచన ఉన్నది.

డిసెంబర్‌లో గుజరాత్, రాజస్తాన్, దక్షిణ పంజాబ్, ఢిల్లీలలోనూ, ఉత్తరప్రదేశ్‌లోనూ మిడుతలదాడి సంభవించినది.

అష్టగ్రహకూటమి- శరీరరక్షణ కవచము

ఈ కూటమియందలి, చెడుగ్రహాలబలము, తప్పించుకొనుటకు, సూర్యగ్రహణ సమయమున, శాస్త్రసమ్మతముగా తయారుచేయబడినది. స్వస్థతపొందని వ్యాధులెన్నియో కుదర్చబడుచున్నవి.

అడ్రసు :- జు లా ల్
521- లింగంపల్లి రోడు
బరకత్‌పురా, హైదరాబాదు.

ఎక్కడా ఎట్టి అరిష్టమూ లేకుండానే అష్టగ్రహకూటమి నివృత్తి

దశసూత్ర ఎన్నికల నిబంధనావళి

ఆరు పార్టీలమధ్య ఒప్పందంపై సంతకాలు

హైదరాబాద్, ఫిబ్ర 5

కాంగ్రెస్, కమ్యూనిస్టు, స్వతంత్ర, జనసంఘం, సోషలిస్టు, ఇత్తెహాదుల్ ముసల్మీను పార్టీల ప్రతినిధులు సమావేశమై నేడిచట దశసూత్ర యెన్నికల నిబంధనావళిని రూపొందించారు.

ఎన్నికల ప్రచారోద్యమాన్ని సాధ్యమైనంత సాగిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగును నిష్పాక్షిక ఎన్నికలను జరుపునుద్దేశంతో ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ కోరికపై పైరాజకీయ పక్షాల ప్రతినిధులు రెండురోజుల సమావేశానంతరం ఈ దశసూత్ర నిబంధనావళి నంగీకరించారు.

ఆరుపార్టీల ప్రతినిధులేగాక ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్, ఎన్నికల ముఖ్యాధికారి శ్రీ కె. సుబ్బారావు, నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్ పి సాతూర్ (ఐ. జి పి బదులు) సమావేశంలో పాల్గొన్నారు. ఇతర రాజకీయ పార్టీలను కూడ ఆహ్వానించినా వాటి ప్రతినిధులెవ్వరూ సమావేశానికి రాలేదు.

అధికార పక్షమైన కాంగ్రెస్ ప్రచారానికై అధికార దుర్వినియోగము జరుగకుండా జాగ్రత్త వహిస్తుంది. రాజకీయ పార్టీల మధ్యగాని కుల, మత, వర్గ, భాషావర్గాల మధ్యగాని విద్వేషాలు రెచ్చకుండా అన్ని పార్టీలు శ్రద్ధవహించాలి. ఓట్లను సాధించుటకు కుల, మత, వర్గ, భాషాప్రాతిపదికపై ప్రచారం జరుగకూడదు ప్రచారార్థం దేవాలయాలను, మసీదులను, చర్చిలను వినియోగించగూడదు- మత లేక యితర ఉత్సవాల సందర్భంగా ఎన్నికల ప్రచారం కూడదు. ఇతర పార్టీల విధానాలను, గతంలో చేసిన పనులను, కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తల రాజకీయ చర్యలను విమర్శించవచ్చు కాని వ్యక్తిగత విమర్శలకు దిగకూడదు. అట్టి విమర్శలు కూడ నిరాధారమైనవిగా నుండకూడదు. వేరే పార్టీల ఊరేగింపులను, సమావేశాలను భంగపరచుటకు యే పార్టీ యత్నించకూడదు. పోలీసులను విమర్శించుట లేక వారికి మంచి ఉద్యోగ పరిస్థితులను లేక వేతనాలను కల్పిస్తాయనుట రాజకీయ పార్టీల ప్రచారములోనుండకూడదు. పార్టీలుసంపూర్ణ స్వేచ్ఛతో యెన్నికల ప్రచార ఉద్యమాన్ని సాగించుకొనుటకు నిర్బంధాలుండకూడదు.

అధికారులు యెన్నికలు నిర్వహించుటలోను, ఓటర్లు తమఓటుహక్కును వినియోగించుకొనుటలోను రాజకీయ పార్టీలనుండి అవరోధాలు కలుగకూడదు.

ప్రత్యేక వ్యక్తికి లేక పార్టికి ఓటు చేయాలని బలవంతపెట్టుట, ఒకరికి బదులు ఒకరు ఓటు చేయుట, లంచమిచ్చి ఓట్లుకొనుట యెన్నికల చట్టం క్రింద శిక్షార్హమగును. ప్రభుత్వ భవనాలను, యజమాని అనుమతిలేకుండా ప్రయివేటు భవనాలను యెన్నికల ప్రచారార్థం వినియోగించకూడదు.

నిబంధనావళిపై శ్రీయుతులు ఎన్. నరోత్తమరెడ్డి (కాంగ్రెస్), మక్దూం మొయినుద్దీన్ (కమ్యూ), ఐ ఎల్. ఎన్. శాస్త్రి (స్వతంత్ర), డా॥ శర్మ (జనసంఘం), టి. చౌదరి (సోషలిస్టు), ఖాజానిజాముద్దీన్ (ఇత్తెహాద్) సంతకాలు చేశారు.

ప్రతిపార్టీ ప్రతినిధులకోరికపై నిబంధనావళిని ఇండిపెండెంటు అభ్యర్థులకు కూడ సర్క్యులేట్ చేయుటకు ఎన్నికల ముఖ్యాధికారి అంగీకరించారు.

లిమావద్దవిమాన ప్రమాదం

లీమ, ఫిబ్ర 5

పెరూలియా రాజధాని నుండి 550 కిలోమీటర్ల దూరంలో, లీమామరియు టింగోమారియాలమధ్య పయనిస్తున్న ఒక విమానం, నిన్న మధ్యాహ్నంపడిపోయింది అందులోనున్న వారందరూ చనిపోయారు. దానిలో 15 మంది ప్రయాణీకులు గలరు.

త్రివర్ణ పతాకంపై కమ్యూనిస్టుల అత్యాచారం

పాలమించ అసెంబ్లీ నియోజకవర్గములో

కొత్తగూడెం, ఫిబ్రవరి 5

కమ్యూనిస్టు దుండగులు గత నెల 31 న పాల్వంచ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెసువారులు ఉపయోగిస్తున్న కారును అమర్చిన త్రివర్ణ పతాకాన్ని దౌర్జన్యంగా పూడిలాగి తగులపెట్టారని తెలుస్తున్నది. ఈసందర్భంలో యీ నెల 1వ తేదీన బర్లిడిట్ నంతేను కేంద్రంవద్ద నిరసనసభ జరిగినది. కమ్యూనిస్టు దుండగులు అనుసరిస్తున్న దౌర్జన్య చర్యలకు నిరసన తెలుపుతూ వెంటనే వీరిపై చర్యతీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోయుతూ సభలో ఒక తీర్మానం చేయబడినది. ఈ సభకు సుమారు వెయ్యిమంది ప్రజలు హాజరైనారు.

.....

నెల్లూరు జిల్లాలో అగ్ని ప్రమాదం

లక్షా 25 వేల వైచిలుకు నష్టం

నెల్లూరు, ఫిబ్ర 5

నెల్లూరుజిల్లా గూడూరుతాలూకా కుండమడకల గ్రామంలో ఫిబ్రవరి 3న శీఘ్రమైన అగ్నిప్రమాదం సంభవించి 113 గుడిసెలు, 30 ఎడుపులకువ్వలు, ఇతర వంటకువ్వలు, వ్యవసాయ పనిముట్లు కరెన్సీనోట్లు దగ్ధమైపోయాయి. 80 గొర్రెలు, 250 కోళ్ళు కూడా చనిపోయాయి.

ఈ అగ్ని ప్రమాదం వల్ల రు. 125800/-లు నష్టమైనట్లు అంచనా వేయబడింది.

మూఢనమ్మకాలూ, గ్రహశాంతి యజ్ఞాలూ

గోవాపై వలనే చైనాపై కూడా చర్య

దురాక్రమణ ప్రాంతంనుండి తొలగకున్న భాయమని శ్రీ లాల్‌బహద్దర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్ర 5

భారత ఉత్తర సరిహద్దుల నాక్రమించిన చైనా వెనకకు తగ్గకున్న భారత ప్రభుత్వం గోవాపై తీసుకున్న చర్య చైనాపై తీసుకొనుటకు వెనకాడదని కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రకటించారు.

చైనాతో భారతదేశం స్నేహాన్ని కాంక్షించి దురాక్రమణ జరిపిన ప్రాంతాన్ని విడువాల్సిందిగా కోరింది చైనా యీకోర్కెను లెక్కచేయకున్న సైనికచర్యే మార్గాంతరమని శ్రీ శాస్త్రి అన్నారు.

ప్రస్తుతం ఎన్నికలలో పాల్గొనుచున్న పార్టీలు అభ్యర్థులు యెన్నికల ఉద్యమాన్ని ప్రజలకు ప్రజాస్వామ్య సిద్ధాంతాలను బోధించు ఉద్యమంగా సాగించాలని, పార్టీలు పరస్పర విధానాలను విమర్శించుకోవచ్చుగాని వ్యక్తిగత దూషణలు తగవని ఆయన చెప్పారు.

గత రెండు ఎన్నికల్లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చి అనితిని నిర్మూలించుటకు ఎంతోకృషి చేయుచున్నది దేశాన్ని పారిశ్రామికీకరణ మొనర్చి వివిధరంగాల ఉత్పత్తిని పెంచుటకు దృఢనిశ్చయం కలిగియున్నది కాంగ్రెసు ప్రతిపక్షాలు నెగ్గకూడదని యెప్పుడూ అనదు. బలమయిన ప్రతిపక్షం ప్రజాస్వామ్యవ్యవస్థకు ముఖ్యావసరం. కాని మనదేశంలో ప్రతిపక్షాలన్నీ కుళ్ళు సుత వ్యక్తిగత ప్రయోజనాలతో కూడి సిద్ధాంతాలకు ప్రాధాన్యత నిచ్చుటలేదనిశాస్త్రిగారన్నారు.

...—

'విమర్శిస్తున్నారని బాధ్యతారహితంగా ప్రవర్తించ లేము'

ప్రభుత్వ రక్షణ విధానంపై శ్రీ కృష్ణమీనన్ వివరణ

తిరువేంద్రం, ఫిబ్ర 5

దేశవిభజన నాటి పరిస్థితులకు బద్ధమై ఇండియా వర్తించినప్పటికీ తన భూభాగాన్ని ఎవరయినా దురాక్రమించినప్పుడు మాత్రం సహించదని భారత రక్షణ మంత్రి శ్రీకృష్ణ మీనన్ నేడిక్కడ ఒకఎన్నికలప్రచార సభలో అన్నారు. పరులదురాక్రమణలో ఉన్న భాగాలపట్ల నిర్ణీత విధానం పరిహారం ప్రభుత్వం వ్యవహరించగలదన్నారు. అయితే ఏ ప్రభుత్వమూ తమ వారిని ప్రమాదంపాలు చేయదని కూడా ఆయన ప్రకటించారు.

గోవా తర్వాత ఇప్పుడు కాశ్మీర్, చైనాలమాట ఎత్తుతున్నారని ప్రభుత్వం కొంతవిమర్శకు గురికాక తప్పదనీ అంతమాత్రాన బాధ్యతారహిత చర్యలకు పూనుకొనే వీలుండదనీ శ్రీ మీనన్ తెలిపారు. ——

బస్సుప్రమాదంలో 18 గురి మృతి

జకార్తా, ఫిబ్రవరి 5

గతరాత్రి జకార్తా పరిసరాలలో ఒకబస్సు మరో కారుతో ఢీకొన్న ప్రమాదమందు 18 గురు చనిపోయారు-

అన్న ప్రశ్న మిగిలింది

యావత్తు దేశంలోనూ ప్రజలు "అమ్మయ్య" అనుకున్నారని వర్తమానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

నేటి సాయంత్రము 5.47 గంటలతో గత ఆరు నెలలుగా ప్రపంచాన్ని భయభ్రాంతము కావించిన అష్టగ్రహకూటమి తొలగిపోయి అందరూ ఎక్కడా ఎట్టి ఉపద్రవాలూ జరుగనందుకు "అమ్మయ్య" అనుకున్నారు. నమ్మకము లేనివారు అష్టగ్రహకూటమి ఏంచేసిందని ఎగతాళిగా మాట్లాడుకోడము, నమ్మకము ఉన్న వారు ఇన్నాళ్ళూ చేసిన జపయజ్ఞాలవల్లనే దష్పలితము శమించిందని వాదించడము మాత్రము మిగిలిపోయింది.

ఢిల్లీలో గత కొన్ని దినాలుగా వందలాదిప్రదేశాలలోజరుపబడుతున్న యజ్ఞాల పూర్ణాహుతులు నేడు నిర్వహించబడ్డాయి మత ప్రవచనాలకు భజనలకూను వేయలడిన పామియానాలన్నీ దింపివేశారు కొన్నాళ్ళుగా అష్టగ్రహకూటమి భయముతో మందగించిన వ్యాపారము ఈ సాయంత్రము కాస్త పుంజుకుంది. రైల్వే స్టేషన్లలో తిరిగి ప్రయాణీకుల హడావుడి కనిపించింది. కొన్నిచోట్ల అష్టగ్రహకూటమి నివృత్తి సూచకముగా ఘంటానాదాలు, తూర్యనాదాలు చేయబడ్డాయి. ఢిల్లీగేట్ వద్ద బ్రహ్మాండమైన యజ్ఞాన్ని నిర్వహిస్తున్న స్వామి మధ్వాచార్య యీ అష్టగ్రహకూటమి ఫలితము రెండున్నర సంవత్సరాలుంటుందన్నారు. దుష్ఫలితం ఉండకపోదనీ అది భవిష్యత్ సంఘటనలవల్ల తెలుస్తుందనీ తాను చేసే యజ్ఞము మరో మూడు వారాలు సాగుతుందనీ స్వామి మధ్వాచార్య విలేఖరులకు చెప్పారు. ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త శ్రీ రామకృష్ణ డాల్మియా కూడ మాట్లాడుతూ జ్యోతిషం మృషాకాదనీ గ్రహచారం ఫలితాలు తప్పక ఉంటాయనీ, తన జీవిత సంఘటనల వల్లనే తెల్సుకున్నానన్ అన్నారు.

కలకత్తాలో

అష్టగ్రహకూటమి చేలాది విచ్ఛగాండ్రకు మేలుచేకూర్చినట్లు ఇక్కడ అనుకుంటున్నారు. దుష్ఫలితాలు లేకుండా నివృత్తి అయిన అష్టగ్రహకూటమివల్ల దేవాలయాలవద్ద స్నానఘట్టాలవద్ద ఆస్తికులు ధర్మాచారపరులూ కావించిన భూరివితరణలవల్ల విచ్ఛగాండ్రకు తోలెలు మాత్రం నిండాయి. పూజలు,యజ్ఞాలు దుష్ఫలితాల్ని తొలగించినట్లు చెబుతున్నారు. నేటిసాయంత్రం కలకత్తా నగర జీవితం యథాస్థాయి నందుకొంది.

పాట్నా, మాంఘీర్లలో

బిహార్ రాజధాని నగరం పాట్నాలో నేడు ప్రజాజీవితం యథారీతిగానే సాగింది 1934లో ఘోరమైన భూకంపానికి గురైన మాంఘీర్ నగరంలో మాత్రం ప్రజలకింకా భీతి వదలలేదు. ఒకలారినడుస్తుంటే వచ్చిన శబ్దాన్ని విని అదే భూకంపధ్వని అనుకొని గంద్రగోళంతో ప్రజలు ఇళ్ళనుండి బయటికి రావడములో ఆ తొక్కిసలాటలో గత శనివారము నాడు మాంఘీర్‌లో ఒక కారుక్రింద పడి ఒకరు మరణించారు, పలువురు గాయపడ్డారు- అష్టగ్రహ కూటమికి భయపడి కోర్టులలో కేసులకు హాజరు కావలసిన పార్టీ లెవ్వరూ బాధపడనగ శనివారంనాడు మాంఘీర్‌లో కోర్టులన్నీ ఆనాటిపని పాయిదా చేసుకోవలసి వచ్చింది

ముజఫర్ పూర్‌లోని మార్కెటు మూడు దినాలుగా మూసి ఉంది. బిహార్‌లో అనేకచోట్ల యింకా భజనలు, నామసంకీర్తనలు, జరుగుతూనే ఉన్నాయి.

కటక్‌లో

కటక్‌లోకూడాయథాపరిస్థితిఉంది. రాత్రి అంతా జాగరణచేసి భజనలు చేసిన భక్తులు నేటిఉదయం ఇకప్రమాదం తప్పిందనుకుంటూ ఇండ్లకువెళ్ళారు. కటక్ చండీ ఆలయంలో మాత్రం నేటిరాత్రివరకూ పూజలు పాగాయి. వాతావరణంలో కూడా మార్పేమీ లేనందున నగరంలోని కార్యాలయాలూ, పాఠశాలలూ మామూలుగానే నేడు పనిచేశాయి.

గౌహాతిలో ప్రజలంతా నేడు తమ తమ భార్యలకాలాలకు హాజరయ్యా (చివరి పేజీ చూడుడు)

క్యూబాకు కమ్యూనిస్టు దేశాల నుండి యుద్ధసామగ్రి

అమెరికా తలపెట్టిన దురాక్రమణను తాము ఎదుర్కొనగలమని ఫిడెల్ కాస్ట్రో ప్రకటన

వాషింగ్‌టన్, ఫిబ్ర 4

సోవియట్ యూనియన్ ఇతర కమ్యూనిస్టు దేశాల నుండి క్యూబా గత సంవత్సరం 5 నుండి బాంబాలు 100 వరకు మిగ్ జెట్ ఫైటర్ విమానాలను 150 నుండి 200 వరకు టాంకులను పొందిదని ఇక్కడి అమెరికన్ వర్గాలు తెలుపుతున్నాయి.

1960 నవంబరు మరియు 1961 ఆగస్టులమధ్య క్యూబాకు అదనముగా మరికొంత ఆయుధ సామగ్రి అందినదట. అందులో 50 నుండి 100 వరకు భారీ ఫిరంగులు 500 నుండి వెయ్యి వరకు భారీ తుపాకులు, 500 నుండి వెయ్యివరకు టాంకులపై ప్రయోగించే మెషిన్‌గన్‌లు రివాల్వర్లు 4వేల ట్రక్కులు ఇతర సైనిక శకటాలు కలవు. ఇంకా పలు హెలికాప్టర్లు రవాణా విమానాలు కూడా క్యూబాకు కమ్యూనిస్టు దేశాలు పంపాయట.

ఫిడెల్ కాస్ట్రో ప్రకటన

హవానా, ఫిబ్ర 5

క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో పశ్చాత్తులు అమెరికన్ దేశాలు క్యూబాను వెలివేయడానికై తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ ఇట్టి నిర్ణయాలు క్యూబా అనుసరిస్తున్న మార్గాన్ని మార్చలేవన్నారు.

యునైటెడ్ స్టేట్సు క్యూబాపై కొత్తగా తలపెట్టిన దురాక్రమణను ఎదుర్కొనడానికి తమసైన్యం సిద్ధంగా ఉన్నదని క్యూబాలో ఒక శ్రీ ఒక పుడుమడు కనీసం ఒక తుపాకి మిగిలి ఉన్నా ప్రతిఘటన కొనసాగగలదని ఫిడెల్ కాస్ట్రో ప్రకటించారు.

'హత్య సమయంలో అధికారి ఇంట్లోనే ఉన్నాను'

సూర్యనారాయణమ్మను తాను చంపలేదనీ, తనపై కేసుఅల్లబడిందనీ శ్రీ చెన్నయ్య వాఙ్మూలం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 5

సూర్యనారాయణమ్మ హత్య కేసు నిందితుడు శ్రీ తోట చెన్నయ్య (మాజీ సి. ఐ. డి. జమేదార్) నేడు ప్రిన్సిపల్ సెషన్ జడ్జి శ్రీ ఓబులరెడ్డి ముందు తాను హత్యసంగతే ఎరుగననీ దర్యాప్తు చేసిన అధికారి డి వై. ఎస్. పి. శ్రీ రామచంద్రన్ అంతా తన మీద కల్పించారనీ చెప్పాడు.

డిఫెన్స్ తరపున తుదిసాక్షి శ్రీ రామచంద్రన్ క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తికావడంతో నిందితుని విచారణ ప్రారంభమైంది తన పక్షాన ఎవరినైనా సాక్షుల్ని కోర్టుకురప్పించాలా అనిప్రశ్నించగా చెన్నయ్యలేదని జవాబిచ్చాడు. తనసుకూడా ఒక సాక్షిగా విచారించాలా అన్న ప్రశ్నకు కూడా లేదని చెన్నయ్య అన్నాడు. తానే హత్యచేసినట్లు ఇదివరకు ఇచ్చిన వాఙ్మూలాలన్నీ అబద్ధమనీ పోలీసు బలవంతాన అలా చేశాననీ కూడా చెన్నయ్య అన్నాడు. తన చేలికి తగిలిన గాయాన్ని గురించి ప్రశ్నించగా అది డిసెంబర్ 4వ సైకిల్ చైనువల్ల ఏర్పడిందనీ ఆ విషయం తన అధికారి సూర్యారావుగారి భార్యఅడిగితేచెప్పే ఉన్నాననీ చెన్నయ్య తెలిపాడు.

నేడు చెన్నయ్య కోర్టులో చెప్పిన వివరాలుఇవి:

డిసెంబరు 6 రాత్రి శ్రీ రామచంద్రన్ సూర్యారావుగారి ఇంటికి వచ్చారు శ్రీ అయ్యపురాజు (చనిపోయిన సూర్యనారాయణమ్మ భర్త) కూడా ఉన్నారు- ముగ్గురూ మాట్లాడుకున్నారు- శ్రీ సూర్యారావు చెన్నయ్యను పిలిచి కాఫీ తెమ్మనగా వంటఇంట్లోంచి తెచ్చి ఇచ్చాడు- తరువాత రామచంద్రన్ బైటికి వచ్చి చెన్నయ్యను తనతో రమన్నారు- చెన్నయ్య సైకిల్ మీద వస్తానన్నగా రామచంద్రన్ వద్దని తన జీపులోనే సి-ఐ-డి- క్రాయింబ్రాంచి ఆఫీసుకు తెచ్చారు- అక్కడ హత్యను గురించి తెలుసా అని అడిగారు- మరో గంటకు సూర్యారావు కూడా వచ్చారు- చెన్నయ్యను ఇంటికి పోనివ్వకుండా రాత్రి 12 గంటల వరకూ ప్రశ్నలు వేయగా తనకేమీ తెలియదని చెన్నయ్య చెప్పాడు- రాత్రంతా అక్కడి ఇనస్పెక్టర్లు చెన్నయ్యను బాధించారు- తిండికూడా పెట్టలేదు- మర్నాడు చెన్నయ్య ఇంటికి పోతానంటే పెళ్ళాం పిల్లలు ఇంట్లో లేరని చెప్పారు. వాళ్ళు ఏమైంది ఎక్కడ ఉన్నదీ కూడా ఎవరూ చెప్పలేదు. తాము చెప్పమన్నది చెబితే విడిచి పెడతామన్నారు. నేరంఒప్పుకుంటే చెన్నయ్య కుటుంబానికి రక్షణ ఆర్థికసహాయం చేస్తామనీ అన్నారు. ఆ సాయత్రము కూడా అధికారులు ఆతని కుటుంబం సంగతి చెప్పలేదు. డిసెంబరు 8న కూడా రోజల్లా వేధించారు. ఆ రాత్రి చెన్నయ్యచేత ఒకవాఙ్మూలం చెప్పించారు. అదే ఆతడు 4వ నగర మేజిస్ట్రేట్ ముందు పేర్కొన్న వాఙ్మూలం.

హత్యజరిగిన డిసెంబరు 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు చెన్నయ్య సూర్యారావుగారింటికి వెళ్ళాడు. సూర్యారావు సాయంత్రం 4-30లకు ఇంటికి వచ్చి భార్యతో ఒక గదిలో మాట్లాడారు. పదినిమిషాల్లో వచ్చి అయ్యపురాజు గారిట్లో ఏదో జరిగిందనీ తాను తిరిగి వచ్చేవరకూ ఇంట్లో ఉండమనీ చెన్నయ్యతోచెప్పి సూర్యారావు వెళ్ళారు. చెన్నయ్య సూర్యారావు భార్యను ఆడుగగా అయ్యపురాజు వెనక్కోట్టారనీ రాత్రి 8 వరకూ చెన్నయ్య తమ ఇంట్లోనే ఉండాలని ఆమె చెప్పింది. 5వ తేదీ ఉదయమే చెన్నయ్యను రమ్మన్నారు. అతను మామూలుగా తనద్యూటీ చేసుకుంటూనే వచ్చారు 6వ తేదీ సూర్యారావు ఇంట్లో డిన్నర్ ఉన్నందున కిరసనాయిలు, కూరలు తేవడానికని వారు కోరినమేరకు మధ్యాహ్నం 2గంటలకే చెన్నయ్య సూర్యారావు ఇంటికి రావడం జరిగింది.

పరిశోధకులకు గ్రాంట్లు ఇచ్చే పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

సాంఘిక శాస్త్రం, సాంస్కృతిక విషయాలలో ప్రాథమిక పరిశోధన చేసే వ్యక్తులకు గ్రాంట్లు మంజూరు చేయడానికై భారత ప్రభుత్వం ఒక పథకం ప్రారంభించింది ఈ పథకం క్రింద పరిశోధనలకు అవసరమయ్యే సాధన సంపత్తిని, పరికరాలను ఇతర సామగ్రిని కొనుగోలు చేయడానికి కూడా ధనసహాయం చేస్తారు. సైన్స్, సాంకేతిక శాస్త్రం, విద్య, వాణిజ్యం శాస్త్రాల అధ్యయనానికి యీ పథకం వర్తించదు

ఈ పథకం క్రింద సహాయం పొందగోరేవారు నిర్ణీత ఫారాలలో కేంద్ర వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖకు దరఖాస్తు పెట్టుకోవాలి. ఈ దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లేదా తాము పనిచేస్తున్న ఏ వైనా సంస్థ ద్వారాగాని పంపుకోవచ్చును.

నక్రెకల్ నియోజకవర్గ గ్రామాలలో కమ్యూనిస్టుల రాజీనామాలు

నల్లగొండ, ఫిబ్ర 5

నక్రెకల్ నియోజకవర్గానికి చెందిన చిత్తలూరు గ్రామంలోని పదుముఖ కమ్యూనిస్టులు శ్రీయుతులు చామల సత్యయ్య, తాళాల శ్రీరంగము, అబ్దుల్ అజీమ్ సాహెబు మరో 80 మంది కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టికి రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరారు

గౌరవరంగ్రామంలోని శ్రీమంగలి యాదగిరి మరో 10 మంది కమ్యూనిస్టుపార్టికి రాజీనామాయిచ్చి కాంగ్రెసు సభ్యత్వం స్వీకరించారు. యిటుకలపాడు గ్రామంలో శ్రీ లచ్చయ్య మరో 21 మంది కమ్యూనిస్టుపార్టీతో తెగతెంపులు చేసుకొని కాంగ్రెసులో ప్రవేశించారు.

తుంగలతుర్తి గ్రామంలో శ్రీ మందడి రంగారెడ్డి 20 మంది కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీతో తమ సంబంధాలను వదలుకొని కాంగ్రెసు సంస్థలో చేరారు. లాటిగల్లు గ్రామములో యీవిధంగానే 20మందికార్యకర్తలు పార్టికి రాజీనామాయిచ్చి కాంగ్రెసులో ప్రవేశించారు.

ఈ నియోజకవర్గంలోని గ్రామాలలో కమ్యూనిస్టు పార్టికి రాజీనామాయిచ్చి కాంగ్రెసులో చేరినవారంతా గ్రామాలలో అభ్యర్థులకు యెన్నికలలో విజయం సాధించుటకై కృషి చేస్తున్నారు.

యల్లారెడ్డిలో కాంగ్రెస్ విజయావకాశాలు

యల్లారెడ్డి, ఫిబ్ర 5

ఈ నెల మొదటి తారీకు నుండి శ్రీమతి టి యస్. సదాలక్ష్మి, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు, తన ఎన్నికల సన్నాహాన్ని ప్రారంభించింది. మాసాపురం వాతుచుల్ల, దుర్దారం, అలుగోషిపురం, మిల్కాపురం, ఎర్దారం, మొదలగు గ్రామాలలో ప్రచారము జరిగినాయి.

వాగిరెడ్డిపేట, బహిరంగసభలో శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ కాంగ్రెసు సంస్థను బలపరచి, శ్రీమతి సదాలక్ష్మి గారికే ఓటు యివ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శ్రీమతి సదాలక్ష్మి తమ ఉపన్యాసంలో కాంగ్రెసు పుట్టు పూర్వోత్తరాలను, కాంగ్రెసునే యెందుకు బలపరచాలో వివరించింది.

యెల్లారెడ్డి తాలూకా వెనుకబడిన జాతులవారి ప్రతినిధులు ఒక సమావేశంజరిపి శ్రీమతి సదాలక్ష్మిని బలపరచుటకు తీర్మానించారు

యెల్లారెడ్డి తాలూకా, డ్రైవర్సు, వర్కర్సు యూనియన్ వారు కూడా ఆదేరీతి తీర్మానించారు.

అపూర్వ సూర్యగ్రహణ పరిశీలన

లే, (ఆస్ట్రేలియన్ న్యూగినీ), ఫిబ్ర 5

నేడు ఇక్కడ కనిపించిన సంపూర్ణ సూర్యగ్రహణాన్ని నాల్గు దేశాలకు చెందిన శాస్త్రజ్ఞులు పరిశీలించారు. గ్రహణం ప్రారంభమయ్యే వరకూ ఉన్న మబ్బుతెరలు సరిగా సమయానికి తొలిగి పోయాయి సంపూర్ణ సూర్యగ్రహణంవల్ల ఇక్కడ సగలేచీకటి వ్యాపించింది. ప్రజలంతా ఇళ్ళల్లోనే ఉండిపోయారు. గ్రహణ సమయమందు శుక్ర అంగారక గ్రహాలు ఖగోళంలో స్పష్టంగా కనిపించాయి ఇటువంటి గ్రహణం 5 శతాబ్దాల కొకసారి వస్తుందట.

వైద్య విద్యార్థుల బైఠాయింపు సత్యాగ్రహం

ముఖ్యమంత్రి బసవద్దనుండి వైద్యమంత్రిఇంటివద్దకు మార్పు

హైదరాబాదు, ఫిబ్రవరి 5

ముఖ్యమంత్రి బసవద్ద బైఠాయింపు సత్యాగ్రహము చేస్తున్న 450 మంది వైద్యవిద్యార్థులు తమ సత్యాగ్రహ స్థలాన్ని వైద్యమంత్రి బసవద్దకు మార్చారు.

ఈ విద్యార్థులు 1961 సెప్టెంబరు 18 నుండి సమ్మె చేస్తున్నారు. వీరు జనవరి 27 నుండి ముఖ్యమంత్రి బసవద్ద బైఠాయింపు సత్యాగ్రహము మొదలు పెట్టారు-

—...

భాక్రానంగల్ ప్రాజెక్టుకు కేంద్ర సహాయం

1961-62 లో రు. 92 లక్షలు అప్పు మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

భాక్రానంగల్ ప్రాజెక్టుపై ఖర్చు భరించడానికిగాను కేంద్ర సహాయం క్రింద 1961-62లో పంజాబు రాష్ట్ర ప్రభుత్వానికి రు. 92 లక్షలు అప్పు మంజూరు చేశారు.

ఈప్రాజెక్టుకోసరమైనంజాబు రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతవరకు ప్రస్తుతపు ఋణంకూడా కలుపుకుని మొత్తము రు. 197 23 కోట్ల వరకు అప్పు మంజూరు చేయడము జరిగింది.

దర్శించండి!



ఆకర్షకమైన భగవన్నాటకం మరియు కూచిపూడి నృత్యాలు చూడండి.

కుమారి
యామినీ కృష్ణమూర్తి & పార్టీ
(అంతర్జాతీయ ప్రఖ్యాతి గల నర్తకి)

నేటిరాత్రి
8 గంటలకు
ఎగ్జిబిషన్ థియేటర్‌లో

రేట్లు:- రు. 3/-, 2/-, 1/-

టికెట్లు గ్రిలివన్ గేట్లవద్ద మరియు ఎగ్జిబిషన్ క్లబ్‌లో దొరకగలవు.

(Ex 62-54)

ఇండియా మీద అమెరికన్ సహాయ ప్రభావం

ఒక ప్రముఖుని పరిశీలన

మద్రాసు, ఫిబ్రవరి 5

ఇండియా రాజకీయ, ఆర్థిక సహాయము వహిస్తున్న పాత్ర ఎటువంటిది? ఇండియా లోనూ అమెరికా లోనూ కూడా అనేక మంది అడుగుతున్న ప్రశ్న ఇది.

మద్రాసు క్రిస్టియన్ కాలేజి చరిత్రాధ్యాపకుడైన శ్రీ సుందర్ పవెల్ ఇటీవల ఈవిషయంమీద సమగ్ర పరిశీలన జరిపారు.

ఆయన లాస్ ఏంజిలెస్ లోని కాలిఫోర్నియా యూనివర్సిటీలో డాక్టర్ డిగ్రీకోసం చదువుతూ పైనచెప్పినవిషయము గురించి పరిశోధన చేశారు 850 పేజీలుగల ఆయన థీసిస్‌కు శీర్షిక ఇది: "1950-61 మధ్య ఇండియాకు ఆర్థిక సహాయ కార్యక్రమాలు: వాటి వల్ల జరుగుతున్న ఫలితాల మీమాంస."

అమెరికా ఆర్థిక, సాంకేతిక సహాయాల ప్రభావం ఇండియా రాజకీయ వ్యవస్థమీద ప్రత్యక్షంగా పడుతున్నదనడానికి ఎటువంటి నిదర్శనం లేదని ఆయన వ్రాశారు.

ఆ థీసిస్‌లో ముఖ్యవిషయాలు ఇవి: ఇటీవలి ఇండియా రాజకీయ రంగంమీద అమెరికన్ ఆర్థిక సహాయ ప్రభావం పరోక్షంగా కనిపిస్తుంది. వివిధ సహాయ కార్యక్రమాల మూలముగా ఇండియా- అమెరికాల మధ్య సన్నిహిత బాంధవ్యాలు ఏర్పడ్డాయి. ఇండియా అభివృద్ధికై ఉభయ దేశాలమధ్య మైత్రిపూర్వక సంప్రదింపులు జరగడానికి అవి ఉపయోగపడ్డాయి.

అయితే అమెరికా సహాయ ప్రభావము ఇండియా ఆర్థికరంగంమీద ప్రత్యక్షంగాను, స్పష్టంగాను కనిపిస్తుంది కొన్ని విషయాలమీద ఈ ప్రభావం తగినంత హెచ్చుగా ఉంది."

శ్రీ పవెల్ ఈసందర్భములో పేర్కొనిన విషయాలు ఇవి: ఇండియాకు పెట్టుబడిధనం సమకూరడం: డెవలప్‌మెంటు ప్రాజెక్టులు: పెద్ద పెట్టుబడి సంస్థల స్థాపన.

కమ్యూనిటీ డెవలప్ మెంటు వంటి రంగాలలో అమెరికన్ టెక్నికల్ సహాయ ప్రభావము మూలమునా ప్రజల తత్వములో మార్పు వచ్చినట్లు కూడా నిదర్శనాలు కనిపిస్తున్నాయని అన్నారాయన.

నమిలె గ్రామంలో కమ్యూనిస్టుల దురంతాలు

శుభవర్తమాన్, ఫిబ్రవరి 5

ఆలేరు నియోజకవర్గము నమిలె గ్రామములో కొందరు కూడి కమ్యూనిస్టు ఆఫీసు నేర్పాటు చేసుకొని విపరీతమైన రౌడీచర్యలు గావిస్తున్నారు. ఈ ముఠాకు నాయకుడు ఒక పాతకైదీ. ఈ ముఠావారికి రెండు తుపాకులుకూడా వున్నందుకు ఎక్కువగా భయపడవలసి వస్తున్నది. కాంగ్రెస్ అభిమానులకు పనికలి, మంగలి, మొదలగు పనివారిని పని చేయకుండా అవుచేయించి విషాదకరమైన బాధలకు గురిచేస్తున్నారు. కాంగ్రెస్ అభిమానులను కొట్టినందుకు ఈ ముఠాలోని కొందరిని ఆలేరు పోలీస్ స్టేషనుకు తీసికొనిపోయి రెండవ రోజు విడుదల చేశారు. వారందరు తిరిగివచ్చి విపరీత రౌడీచర్యలకు దిగారు. గ్రామంలో కాంగ్రెస్ అభిమానులకు ప్రాణభయం లేకుండా ప్రభుత్వం చర్య తీసుకోగలందులకు మరియు ఎలక్షన్లు అయ్యేవరకైనా వారివద్ద నున్న తుపాకులు ప్రభుత్వం స్వాధీనపరుచుకొనేందుకు విజ్ఞప్తి చేయనైనది.

పోషకాహార కార్యక్రమంలో శిక్షణ

కార్యక్రమం అమలుకై కొన్ని బాకుల ఎంపిక

హైదరాబాదు, ఫిబ్రవరి 5

ఆహారము మరియు పోషక పదార్థముల పరిశీలన 8వ గ్రామాలలో పూర్తయి, పోషక పదార్థముల కార్యక్రమ విస్తరణ పథకముక్రింద 11 బ్లాకులను 1961 సంలో ఎన్నుకొన్నారు.

20 మంది ముఖ్య సేవికలు, 20 మంది లేడీ హెల్తు విజిటర్లకు "పోషక పదార్థము" పైశిక్షణ ఇవ్వబడినది. గృహశాస్త్రంలో ఇద్దరు అడనక్ గా స్త్రీ బోధకులు, ఇద్దరు ఆరోగ్య అధికారులు, హైదరాబాదులోని పోషక పదార్థ పరిశోధనాగారంలో శిక్షణ పొందారు. 4 బ్లాకులలో ప్రసూతి సహాయకురాండ్రు, గ్రామ మహిళా మండలి నుండి ప్రతినిధులు మరియు గ్రామ లక్ష్యముల శిక్షణ పూర్తియినది మిగతా బ్లాకులలో అన్ని రంగాలలోని వారికి శిక్షణనిచ్చు ఏర్పాట్లు జరుగుచున్నవి.

హైదరాబాదు పోషక పదార్థ పరిశోధనాగారం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌ఛార్జీలు 11 మంది మెడికల్ అధికారులు ఈవరకే శిక్షణ పొందారు.

ప్లవ సం॥ మాఘ శు॥ విదియ
గం 0 34 శతభిషం గం 1-54
ఉ వ 10-44 మొ: 12-9 వరకు
(శాలివాహన శకము: 17-11-1883)
6-2-1962 మంగళ వారము

"వినుమీసంహారణంబును
దనవన మా తత్త్వ
మవ్విధంబున దివ సం
బును రాత్రియు భూత
ములకు జననము విన
యము జేయు
సంక్రీడమెయిన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3-280

6 ఫిబ్రవరి 1962
మంగళ వారము

ఎన్నికల రంగము- రాజకీయపక్షాలు

[4]

ఇంతకు ముందు మేము ఉద్ఘాటించినట్లుగ యీసారి ఎన్నికల రంగములో కనపించుచున్న పార్టీలలో ప్రజాసోషలిస్టు, సోషలిస్టు పార్టీలు విడి విడిగా గోచరించుచున్నవి. భారత దేశములో సోషలిస్టు పార్టీ చరిత్ర అత్యంత విషాదకరమైనది. రాజకీయరంగములో చాల మంచి అవకాశాలు కలిగిన యీ రెండు పార్టీలు వాస్తవిక దృక్పథముతోకూడిన కార్యశూరత్వము లోపించిన దువలన సకాలములో రైలును అందుకొనజాలక పోయినవి. 1952 లో జరిగిన మొట్టమొదటి సాధారణ ఎన్నికలలో యీరెండు పార్టీలు ఒకటిగా నుండినవి. ఆ పరిస్థితిలో దేశములో మంచి ప్రతిపక్షముగా రూపొందగలదని అప్పటి సోషలిస్టుపార్టీ ఆశలు గలిగించినది, కాని దూరదృష్టి లోపించినందువల్ల, అసమర్థత ప్రబలినందువలన, కార్యదక్షత కొరవడినందువలన యీ పార్టీ మొదటి సాధారణ ఎన్నికల తరువాత రెండు చెక్కలైనది. క్రమక్రమముగా యీరాజకీయ వార్టీబలము బహుళపక్షచంద్రుని పలెక్షీణించినది. ఆచార్యనరేంద్రదేవ్ అస్తమించినారు; శ్రీజయప్రకాశనారాయణ రంగమునుండి నిష్క్రమించినారు; డాక్టర్ రామమనోహర లోహియా పార్టీలో యిముడలేదు. స్వయముగా నొక రాజకీయ పక్షమును నిర్వహించగలిగిన దక్షతలేక నానాహంగామా గావించుచు తనఅడుగులకు మడుగులొత్తు వారిని నలుగు రైదుగురిని చేర్చుకొని శ్రీ లోహియా ప్రత్యేక పీఠము నొక దానినిస్థాపించుకొనినారు. ఈవిధముగ పార్టీనాయకత్వము చెల్లాచెదరయి, సంస్థ ఛిన్నాభిన్నమై పోయినది. తనయిల్లును చక్కబెట్టుకొనలేని యీ పార్టీ ప్రజలకు చేయగలిగిన మేలు యేమియును కనుపించుట లేదు. కాంగ్రెసు తన ఆశయమును సామ్యవాదముగ స్వీకరించిన తరువాత యీపార్టీ యొక్క అస్తిత్వము నిరుపయోగమైనది. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత పదునైదు సంవత్సరాలలో బలమైన ప్రతిపక్షముగానైన రూపొందలేక పోయిన యీపార్టీ రాజకీయ రంగములో సాధించగలిగినది యేమియును గనుపించుటలేదు.

రెండవ సాధారణ ఎన్నికలు ముగిసిన తరువాత కొంతకాలానికి శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచార్యులవారికి మరొక రాజకీయపక్షమును స్థాపించవలెనను అభిప్రాయము యేర్పడియున్నది. వెంటనే ఆచార్య గోగనేని రంగనాయకులు వంటి కొందరిని చేర్చుకొని స్వతంత్రపార్టీ పేరుతో నొక రాజకీయ పక్షమును ఆచార్యులవారు స్థాపించినారు. ఈ పార్టీ సభ్యులలో మోడీ మున్షీ, మసానీ, మీనన్ ప్రభృతులు గోచరించుచున్నారు. మరికొంత సూక్ష్మముగా పరిశీలించినచో యీపార్టీ వెనుకనున్న శక్తులు స్పష్టముగా గోచరించుచున్నవి. మాజీ సంస్థానాధీశ్వరులు, జమీందారులు, వారి అంగబలమైన ఫాసిస్టుశక్తులు, పదవీ విరమణ గావించిన తరువాత యేదో యొక వ్యాసంగము గల్పించుకొనదలచిన సివిలియన్ అధికారులు, వారి ప్రత్యేకతయైన నియంతృత్వ ధోరణి కాంగ్రెసులో పదవులు దొరుకనందువలన బయటికి వెళ్ళిపోయిన స్వార్థపరాయణులు, వారిఅపరావతారములు, పెట్టుబడిదారులు, వారి స్వేచ్ఛావ్యాపార మనస్తత్వము యీ పార్టీకి పెట్టని కోటలుగానున్నట్లు వెల్లడియగుచున్నది. సామ్యవాదానికి యీ పార్టీ ప్రతికూలము; సహకారోద్యమము యీపార్టీకి పనికి రాదు; సామాన్య ప్రజల శ్రేయస్సుకు యీపార్టీ కార్యక్రమములో చోటులేదు; ప్రాథమిక సత్వముల పేరుతో యీ పార్టీ వ్యాపార రంగములో పెట్టుబడిదారుల గుత్తాధికారమును, రాజకీయ రంగములో మాజీ సంస్థానాధీశ్వరుల, పెన్షన్ పుచ్చుకున్న సివిలియన్ అధికారుల, జమీందారుల నిరంకుశాధికారమునుపునరుద్ధరించి శాశ్వతముగ పరిరక్షించుటకు కంకణము కట్టుకొన్నది. ఆచార్యులవారి పర్యటనలు, ప్రసంగాలు యీ సత్యమును రుజువు చేయుచున్నవి. కిట్టకథలను చెప్పుటలో ఆరితేరిన ఆచార్యులవారు కాంగ్రెసువాదులకు యేవో పేర్లను పెట్టుటలో తమపురాణ పాండిత్యమును ప్రదర్శించుచున్నారుగాని తిన తిండి, కట్టబట్ట, నిలువనీడ లేనిఅసంఖ్యాక ప్రజానీకమునకు తాము చేయగలిగిన మేలుయేమిటో ఒక్కమారు వివరించిన పాపాన పోలేదు. హెలికాప్టరులతో, విమాన యానాలతో, రూకల బస్తాలతో ఎన్నికలలో గెలువగలమని ఆచార్యులవంటివారు గూడ ఆశించుట విధి వైపరీత్యము. "వృద్ధుల బుద్ధులు సంచలింపవే" అను ఆర్యోక్తిని ఆచార్యులవారు రుజువు చేయుచున్నారు. గాంధీ మహాత్ముని శిష్యులమని చెప్పుకొను ఆచార్యులవారు తమ ఆశయమును నెరవేర్చుకొనుటకై యెటువంటి సాధనమునైనను స్వీకరించుట అత్యంత శోచనీయము. ద్రవిడ మున్నేత్ర కజగము, కమ్యూనిస్టుపార్టీజన సంఘము మొదలైన పరస్పర విరోధశక్తులతో తమకు ప్రథమ శత్రువనిస్వయముగా ప్రకటించిన కమ్యూనిస్టుల పక్షముతో ఆచార్యులవారు ఎన్నికల పొత్తు చేసుకొనుట హాస్యాస్పదముగా నున్నది.

స్వరాజ్యము యొక్క పరమాశయము బీదజనుల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి గావించి, దారిద్ర్యమును తొలగించుటయే నని గాంధీజీ పలుమారులు ఉద్ఘాటించియున్నారు. గాంధేయ సిద్ధాంతాలను పలుమారులు పేర్కొనుచు పురాణాలను, శాస్త్రాలనుగూర్చి వ్యాఖ్యానించుచు ధర్మప్రవచనాలుగావించు శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచార్యులవారు నిరుపేదలనందరిని నష్టేటద్రోసి సాధారణ ప్రజలకు తిండి, గుడ్డ, నీడ లేకపోయినప్పటికిని శ్రీ మంతులను మరింత శ్రీమంతులను గావించుటకు కంకణ ధారులై కుతర్కములతో, వితండములతో ప్రసంగాలుగావించుచు కౌటిల్య నీతియొక్క హద్దులను గూడ దాటిపోయి విజృంభించుచున్నారు. ఈ విజృంభణము వల్ల ఫలితమేమియు కలుగజాలదు. సంస్థానాధిపతుల గద్దెలను, కిరీటాలను కోటీశ్వరుల గుత్తాధికారమును పునరుద్ధరించి సామాన్య ప్రజల శ్రేయస్సును వానికి బలిగావించు పయత్నాలు నవభారతములో కొన సాగజాలవు. కాంగ్రెసుపై అక్కసు దీర్చుకొనుటకు దుమ్మెత్తిపోయుచు రాగ గయ్యాళి తనమును ప్రదర్శించినంత మాత్రాన దేశసమస్యలు పరిష్కారము కాజాలవు. కాలదోషము పట్టిన రాజకీయాదర్శాలను పట్టుకొని ప్రాకులాడు స్వతంత్రపార్టీసత్యస్వరూపమును భారత ప్రజలు తప్పక గుర్తించగలరు. అసంఖ్యాకులైన బీద ప్రజానీకము శ్రేయస్సును కాంక్షించి, దేశ సౌభాగ్యమును అభిలషించి, నియంతృత్వ శక్తులను అరికట్టి సర్వజనులకు సమానావకాశాలు కల్పించవలసిన ఆవశ్యకతనుగుర్తించి ఓటర్లు స్వతంత్రపార్టీని యీ ఎన్నికలలో నిరాకరించ గలరని నిశ్చయముగా చెప్పవచ్చును.

కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి తోడ్పడండి

క్రిస్తానపల్లి ఎన్నికల సభలో ప్రముఖుల విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5

మహబూబ్‌నగర్ జిల్లాలోని క్రిస్తాన్‌పల్లిలో యీనెల 2 వ తేదీ రాత్రి జరిగిన కాంగ్రెస్ ఎన్నికల సభకు మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్ చంద్రయ్య అధ్యక్షత వహిస్తూ దేశంలోబహుముఖపార్టీ కాంగ్రెసు ఒక్కటేనని మరో రాజకీయ పార్టీకి ప్రజలలో పలుకుబడి లేదని బలమైన రాజకీయపార్టీనే యెన్నికలలో బలపర్చటం అవసరమని యితరపార్టీలు చేయు ప్రచారాన్ని చూచి మోసపోవద్దని హెచ్చరించారు. కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారం స్వీకరించిన నాటినుంచి ప్రజలకు ప్రణాళికాబద్ధమైన ప్రణాళికా పథకాలు అమలు పరచి దేశం ప్రగతి పథంలో పురోగమించడానికి కృషిచేశాయి. అరించిన లక్ష్యాలు సిద్ధించడానికి వీలుగా యీ యెన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు విజయం చేకూర్చి అటు కేంద్రంలోను యిటు రాష్ట్రంలోను కాంగ్రెసుసంస్థ అధికారంలోకి రావడానికితోడ్పడాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీ జగన్నాథం ఎం.ఎల్.సి. ఎన్నికలలో యిక్కడి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులు సభలో ప్రసంగించారు.

అసెంబ్లీ నియోజక వర్గాలలో కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి పర్యటన

లోక్‌సభ స్థానానికి పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి జడ్చర్ల, మహబూబ్‌నగర్, షాద్‌నగర్, మద్దూర్ శాసనసభ నియోజక వర్గాలలో యిటీవల యెన్నికల పర్యటన జరిపి ఆయా నియోజక వర్గాలలోని ప్రముఖులను కలుసుకొని ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల విజయానికై కృషి చేయవలసిందని అభ్యర్థి కోరారు. ఈ సందర్భంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన కాంగ్రెసులోని తిరుగుబాటుదార్లకు ఎన్నికలలో గుణపాఠంచెప్పాలని కార్యకర్తలకు సలహా యిచ్చారు. వీరి పర్యటనలో శాసన సభ్యులు శ్రీ ఎన్. వి. జగన్నాథం పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల శుష్క వాగ్దానాలు నమ్మవద్దు

తడకమళ్ల గ్రామ బహిరంగసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి హితవు

నర్సాపూర్, ఫిబ్రవరి 5

తడకమళ్ళ గ్రామంలో గత 31 వ తేదీ రాత్రి జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య రేపుదేశ వ్యాప్తంగా జరుగబోయే జనరల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పంపచేయ సంకల్పించిన మహత్తర కృషికి దోహదంచేయాలని ప్రజలనుద్బోధించారు. కమ్యూనిస్టులు ఎన్నికల సమయంలో చేయు శుష్కవాగ్దానాలను బూటకపు ప్రచారాలను నమ్మి లొంగవద్దని ఆయన హితవు చెప్పారు.

నర్సాపూర్ నియోజకవర్గ గ్రామాలలో లఘుపరిశ్రమల మంత్రి పర్యటన

నర్సాపూర్ నియోజక వర్గములోని కాటిక్కల్లు అయిటిపాముల నోముల గ్రామాలలో కాంగ్రెసు యెన్నికల ప్రచార సభలు, ఊరేగింపులు గత నెల 29 న భారీయెత్తునజరిగాయి ఈకార్యక్రమాలలో రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ పాల్గొని ఎన్నికలలో ఈ నియోజక వర్గమందు పోటీచేయు కాంగ్రెసు అభ్యర్థికి అఖండ విజయం చేకూర్చవలసిందని సభలలో ప్రజలకు విజ్ఞప్తిచేశారు. గత 15 యేండ్లలో కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనాలు కల్పించుటకై చేసిన అవిరళ కృషిని ఆయన వివరించారు. ఈమూడు గ్రామాలలో జరిగిన సభలకు పరిసర గ్రామాలకు చెందిన వేలాది ప్రజలు హాజరైనారు.

ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ రామకృష్ణారెడ్డి సభలో ప్రసంగించారు. తర్వాత చిత్తమూరారిదళ సభ్యులచే బుర్రకథ చెప్పబడినది.

ల్యాండ్ కాలనైజేషన్ పథకాల అమలు వివరాలు

విశాఖపట్నం జిల్లాలో

హైదరాబాద్, ఫిబ్రవరి 5

పెడ్యూల్డు తెగలవారికి ప్రయోజనాలు కల్పించుటకై విశాఖపట్నం జిల్లాలో భూముల పరిశీకరణ పథకాలు (ల్యాండ్ కాలనైజేషన్ పథకాలు) అమలు పరచబడుచున్నవి. ఈపథకాలు నిర్విఘ్నంగా అమలు కావడానికి ప్రత్యేక ఫైనాన్సు కార్పొరేషన్ ప్రారంభించబడినది.

ఏజెన్సీ ప్రాంతంలో రబాణా సౌకర్యాలు అభివృద్ధిచేయుటకై తయారు చేయబడ్డ 21 రోడ్డు నిర్మాణ పథకాలలో 2 మినహా మిగతావన్నీ అమలు పరచబడుచున్నవి మంచినీటి వసతి కల్పించుటకై నిర్దేశించిన 250 మంచినీటి బావులలో 64 బావులు త్రవ్వబడ్డాయి. ఇక్కడివారికి గృహవసతి లభింప చేయుటకై గృహాలు నిర్మించాలని వార్షిక లక్ష్యంగా పెట్టుకొన్న 4 వందల యిండ్లలో 15 యిండ్లు కట్టడం పూర్తి అయినది.

సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యాన కొండజాతులవారి బిడ్డల కొరకు 2 పాఠశాలలు 4 హాస్టళ్ళు 1961 లో ప్రారంభించబడ్డాయి. పెడ్యూల్డు కులాలు పెడ్యూల్డు తెగలకు చెందిన 2 వేల మంది విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్టయిపెండ్లు మంజూరుచేయుటకు సాంఘిక సంక్షేమశాఖ రూపొందించిన పథకము ననుసరించి 1,726 మందికి స్టయిపెండ్లు స్కాలర్‌షిప్పులు ఇవ్వబడ్డాయి

వార్షికంగా 12600 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మొదలైనవి కొనుక్కోవడానికి ఆర్థిక సహాయము చేయుటకై రూపొందించిన పథకం ప్రకారం 526 మందికి ధన సహాయం చేయబడినది. 2595 మందికి వసతిసౌకర్యము కల్పించాలని నిర్దేశించిని యీ హాస్టళ్ళలో 2593 మందికివసతికల్పించబడినది. కుటీర పరిశ్రమలు నెలకొల్పడానికి 243 మంది పనివారికి ఆర్థిక సహాయం చేయబడినది 5 వందల మంది తోడ్పాటుతోన్ బావులు ఈసంవత్సరంలో త్రవ్వటం జరిగింది.

మాలీకి భారత రాయబారి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

రాయబారి స్థాయిలో మాలీ ప్రభుత్వంతో దౌత్య సంబంధాలు నెలకొల్పడానికి భారత ప్రభుత్వం నిర్ణయించి మనాలాని భారత హైకమీషనరు శ్రీ ఖుట్‌చంద్‌ను మాలీకి భారత రాయబారిగా నియమించారని కేంద్ర విదేశ వ్యవహారాలమంత్రిత్వ శాఖ మొన్ననొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

కమ్యూనిస్టుల శుష్క వాగ్దానాలు నమ్మవద్దు

తడకమళ్ల గ్రామ బహిరంగసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి హితవు

నర్సాపూర్, ఫిబ్రవరి 5

తడకమళ్ళ గ్రామంలో గత 31 వ తేదీ రాత్రి జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య రేపుదేశ వ్యాప్తంగా జరుగబోయే జనరల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పంపచేయ సంకల్పించిన మహత్తర కృషికి దోహదంచేయాలని ప్రజలనుద్బోధించారు. కమ్యూనిస్టులు ఎన్నికల సమయంలో చేయు శుష్కవాగ్దానాలను బూటకపు ప్రచారాలను నమ్మి లొంగవద్దని ఆయన హితవు చెప్పారు.

నర్సాపూర్ నియోజకవర్గ గ్రామాలలో లఘుపరిశ్రమల మంత్రి పర్యటన

నర్సాపూర్ నియోజక వర్గములోని కాటిక్కల్లు అయిటిపాముల నోముల గ్రామాలలో కాంగ్రెసు యెన్నికల ప్రచార సభలు, ఊరేగింపులు గత నెల 29 న భారీయెత్తునజరిగాయి ఈకార్యక్రమాలలో రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ పాల్గొని ఎన్నికలలో ఈ నియోజక వర్గమందు పోటీచేయు కాంగ్రెసు అభ్యర్థికి అఖండ విజయం చేకూర్చవలసిందని సభలలో ప్రజలకు విజ్ఞప్తిచేశారు. గత 15 యేండ్లలో కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనాలు కల్పించుటకై చేసిన అవిరళ కృషిని ఆయన వివరించారు. ఈమూడు గ్రామాలలో జరిగిన సభలకు పరిసర గ్రామాలకు చెందిన వేలాది ప్రజలు హాజరైనారు.

ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ రామకృష్ణారెడ్డి సభలో ప్రసంగించారు. తర్వాత చిత్తమూరారిదళ సభ్యులచే బుర్రకథ చెప్పబడినది.

ఆయుర్వేద ఆరోగ్య కేంద్రముల పరిశీలన

ఇండియన్ మెడిసిన్ స్పెషల్ ఆఫీసరుచే విజయవాడ, ఫిబ్రవరి 5

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎం.ఎస్. జి.ఒ. నెం. 2281 ననుసరించి, ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలిపర్యవేక్షణలో నిర్వహింపబడుచున్న గుంటూరు జిల్లాలోని ఆయుర్వేదఆరోగ్య కేంద్రములు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇండియన్ మెడిసిన్ స్పెషల్ ఆఫీసరు శ్రీ రాయ్ రామచంద్రఆస్థాన దర్శించారు. వారితో ఆంధ్రఆయుర్వేదలోర్డు రిజిస్ట్రారు శ్రీ జి. శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్‌గార్లు పర్యటన యంతటా పాల్గొనినారు.

తొలవ తేదీనికాడికొండ ఆయుర్వేద ఆరోగ్య కేంద్రమునందునిర్వాహకులు శ్రీమతి ఎ. రాధాబాయ్ స్వాగతము యిచ్చారు స్థానిక ప్రముఖులు శ్రీ గోగినేని కనకయ్య, శ్రీ గోగినేనివెంకటసుబ్బయ్య మొదలైనవారు ప్రజల వైద్యావసరములు వివరించారు ఆరోగ్య కేంద్రముల కార్యక్రమము శ్రీ కవిరాజమోహన్ వివరించారు స్పెషల్ ఆఫీసరు రిజిస్ట్రారుగార్లు కేంద్ర నిర్వహణ విధులు పరిశీలించారు.

బడేపురములోని ఆయుర్వేదఆరోగ్య కేంద్రమున గ్రామ ప్రముఖులు శ్రీ కె. రాఘవయ్యగారు స్వాగత మిచ్చారు. నిడుముక్కుల గ్రామములోని ఆయుర్వేద ఉచిత వైద్యశాలలో శ్రీ వి. గోవయ్య స్వాగతమిచ్చారు. శ్రీ కవిరాజమోహన్ ప్రసంగించుతూ ప్రభుత్వ జి.ఒ. ననుసరించి ప్రజాసహాయమును అర్థించి ప్రభుత్వ సహాయముమర్థించవలసిన రీతులు వివరించారు. పొన్నెకల్లు కేంద్రమునందు శ్రీ హనుమంతరావు స్వాగతమిచ్చారు. గుంటూరులోని శ్రీ నాగార్జున మూలికా ప్రదర్శన శాలయందు శ్రీ నిరిపురపు సేతుమాధవరావు స్వాగతమిచ్చారు అచ్చటనే జరిగిన గుంటూరు పట్టణ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్ల కన్వెన్షనులో హాజరైన శ్రీశిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి, వై. వేణుగోపాలరావు పుల్లాపంతుల గవరయ్య పంతులు మొదలయినవారు ప్రాంతీయ వైద్యావసరములు వివరించారు. శ్రీ రాపర్తి రామజోగి వందన సమర్పణ చేశారు.

మరునాటి కార్యక్రమమున నర్సాపల్లిశాలూకా పీసపాడు ఆయుర్వేద ఆరోగ్య కేంద్రమును దర్శించారు శ్రీ బుర్రా పూర్ణానందం స్వాగతం యిచ్చారు. గ్రామపంచాయతీ పెద్దలు హాజరైనారు. వినుకొండ శాలూకాలోని బొగ్గరం కేంద్రమునందు శ్రీ యన్. నారాయణస్వాగతంఇచ్చారు. బొగ్గరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ బి. వి. రంగయ్య ప్రజల ఆరోగ్య స్థితిని వివరించి ప్రభుత్వ సహాయంకోరారు.

కొచ్చర్ల ఆరోగ్య కేంద్రమునందు శ్రీ దివి అనంతరామాచార్యులు స్వాగతము యిచ్చారు. వైద్యావసరములను గురించి కేంద్రమునందు శ్రీ అబ్బూరి వెంకటసుబ్బయ్య స్వాగతం ఇచ్చారు ప్రజలు విజ్ఞప్తి సమర్పించారు. పై 8 కేంద్రములలో స్పెషల్ ఆఫీసరు శ్రీ రామచంద్ర ఆస్థాన తమ శక్తికొలది సహాయము చేయగలమని చెప్పారు.

.....

ఆర్ట్సు మరియు కామర్సు కళాశాలకు బృందగాన పోటీలో షీల్డు లభ్ది

హైద్రాబాదు, ఫిబ్రవరి 5

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన సంఘాధ్వర్యమున నిన్న అంతర్-కళాశాల బృందగానం పోటీలు నిర్వహింపబడినవి. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్సు మరియు కామర్సు కళాశాల రోలింగ్ షీల్డును గెల్చుకున్నది. ఈ కళాశాల బృందంలో సురేంద్రసింగ్, కె. కాశీనాథ్‌రావు, రెహమాన్ రఫీ, లక్ష్మీనారాయణ, శశికళ కిర్లోస్కర్, ఉమా ఆస్థానా, శేష సుందరం, భాగ్యేశ్వరి పాల్గొన్నారు డానియల్ మాథిఎస్, పి. సుందర్ రావు, నాజిర్ అహమద్ వయోలి, హార్మోనియం, ధోల్కీన్ హిలను నిర్వహించారు.

ఇండియా క్రికెట్ జట్టు

ట్రినిడాడ్, ఫిబ్రవరి 5

17 గురు భారత క్రికెట్ క్రీడాకారులు కాప్టెన్ నారీ కంట్రాక్టర్, మాజీ భారత క్రికెట్ కాప్టెన్, ప్రస్తుత మేనేజర్ గులాంఅహమద్‌తో నిన్న సాయంత్రం ఇక్కడి నుండి పెరూకోకు విమానములో వెళ్ళారు.

స్వతంత్ర పార్టీకి నిర్ణీత పథకంలేదు

బెల్గాం బహిరంగసభలో ప్రధాని శ్రీ నెహ్రూ విమర్శ

బెల్గాం ఫిబ్రవరి 5

మైసూర్ ఎన్నికల పర్యటనార్థం ప్రధాని శ్రీ నెహ్రూ బీదర్ నుండి నేడు యిచటికి వచ్చారు. సాంబ్రా విమానాశ్రయంలోఆయనకుఘనమైన స్వాగతమీయబడింది.

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ కెంగల్ హనుమంతయ్య, కేంద్రదేశీయాంగఉపమంత్రిణి శ్రీమతి వయోలెట్ ఆల్వా, మైసూర్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పతో శ్రీ నెహ్రూవిమానాశ్రయంనుండి బెల్గాం నగర సరిహద్దుపై నిజలింగరాజ్ కళాశాలకు వెళ్ళారు. వీరు ప్రయాణించిన 8 మైళ్ళ దారిపొడుగునావేలకొలది ప్రజలు జయ నినాదాలతో స్వాగతము చెప్పారు

లింగరాజు కళాశాల మైదానంలో 60 వేల మంది పాల్గొన్న సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ తిరిగి కాంగ్రెసును గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు.

"బెల్గాంలో కాంగ్రెసు అభ్యర్థులతో ప్రజాసోషస్టు, స్వతంత్రపార్టీ అభ్యర్థులు పోటీ చేయుచున్నారు." స్వతంత్రపార్టీకి ఒక నిర్ణీతపథకంలేదు. సామ్యవాద సిద్ధాంతాలకు అది వ్యతిరేకి కాంగ్రెసు దేశములో పారిశ్రామికీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అట్టి కార్యక్రమమువల్ల ప్రజల సంక్షేమ సాధనవిప్లవం సాగుచున్నది. ఈ పారిశ్రామిక విప్లవం ప్రజలందరికీ ఉద్యోగావకాశాలను కల్పించి దేశములోఅసమానతాన్ని నిర్మూలిస్తుంది దేశమంతటపంచాయత్ రాజ్ స్థాపించబడుచున్నది యీ కార్యక్రమంతో అధికార వికేంద్రీకరణ జరిగి సుస్థిర ప్రజాస్వామ్యం నెలకొంటుంది అన్నారు శ్రీ నెహ్రూ.

సమావేశానంతరం శ్రీ నెహ్రూ ధార్వార్ హుబ్లీ పర్యటనకువెళ్ళారు.

సాంబ్రా విమానాశ్రయములో ప్రధానికి మహారాష్ట్రీ ఏకీకరణసమితి ఒక నివేదిక సమర్పిస్తూ - మహారాష్ట్ర) మైసూరు సరిహద్దు వివాదాన్ని తక్షణమే పరిష్కరించాలని కోరింది.

నిజామాబాద్ జిల్లాలో ఎన్నికల పరిస్థితి

8 స్థానాలకు 20 మంది పోటీ: 7 గురు కాంగ్రెసువాదులపై క్రమశిక్షణ చర్య

(మా ప్రత్యేక విలేఖరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 5

నిజామాబాద్ జిల్లాలో ఎన్నికల హడావుడి తీవ్రరూపం దాలుస్తున్నది నామినేషన్ పత్రాలఉపసంహరణానంతరము యీ జిల్లాకు చెందిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 20 మం

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం ఫిబ్రవరి 7

ఉ: 6-30 సుప్రభాత్, 6.35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ. 7.00 తె-వా, 7-15 సంగీత శిక్షణ. 7-30 టి. జి. పద్మనాభన్, 8-00 అం-వా, 8.15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ. 8-45 పత్రికా సారం సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు, 12.10ఉన్నతపాఠశాలలకు(ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం 1.30 వాణీజానో: ఖయాల్ 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక పత్రికటనలు: 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ) 7-00 తె-వా, 7-15 అదాన్ పఠాన్, 7-30 శ్రోతలు కోరినపాటలు, 8-00 నాటిక (విజయవాడనుండి రిలే). 8-30 పి. కుప్పుస్వామి: వయొలిన్, 9-00 అం-వా, 9-15మ-వా, 9-30(ఢిల్లీనుండి రిలే) 9-50 వాణీజానో: ఖయాల్, 10-10 శంకరరావు: సితార్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ(499 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 పత్రికా సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాదు ఎవలె 12-10 నేతి శ్రీరామశర్మ: కమెలిన్ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 టి.జి. పద్మనాభన్, 2-30 వాతావరణసూచన,ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమము, 7-30హైదరాబాద్ ఎవలె, 9-15 సంగీత నాటక గీతాలు, 9-30 హైదరాబాద్ ఎవలె, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30సుధోదయం, 6.35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 ప్రసార విశేషాలు. 7.00 తె-వా, 7-15 సంగీత శిక్షణ. 7-30 హైదరాబాద్ వలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము,11-40 ఉన్నత పాఠశాలలకు,(హైదరాబాదు నుండి రిలే), 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 ఎస్. కృష్ణస్వామి: వయొలిన్, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక పత్రికటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తా చిత్రి సమీక్ష ఎమ్. మల్లికార్జునరావు, 7-40వీణా సంగీతం, 7-45 లలిత సంగీతం: ఎమ్. వి. నాగరాజు, 8-00 నన్నువిడువరల చేయండి నాటిక రచన: కన్నెగంటి పార్వతీదేవి, 8-30 ఆకాశవాణి వాద్యబృందము, 9-[illegible] అం-వా,9-15 లలిత సంగీతం: ఎమ్ వి. నాగరాజు 9-3[illegible] ఇంగ్లీషులో, 9-50 మదురైమణి అయ్యర్: లాల్‌గుడి జి జయరామన్: వయొలిన్, డి. రామమోహనరావు: మృదంగం, 10-3 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సోవియట్ ప్రతినిధి జోరిన్‌తో అదౌలా సమావేశం

ఉభయదేశాల మధ్యగల దురభిప్రాయాలు తొలిగాయని అదౌలా

న్యూయార్క్, ఫిబ్రవరి 5

సోవియట్ యూనియన్ మరియు కాంగో మధ్య ఇటీవల జరుగుతున్న తప్పుడు అభిప్రాయాలు దూరంచేయబడినవని ఐక్యరాజ్యసమితిలో సోవియట్ స్థిరప్రతినిధియైనజోరిన్‌ను కలసిన తర్వాత కాంగో ప్రధాని అదౌలా ప్రకటించాడు.

ఈ సమావేశానంతరం పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ అదౌలా మరియు జోరిన్ తమ సమావేశము కేవలము సాధారణమైనదేనని స్నేహ సంబంధాల కల రెండు దేశాల మధ్య జరిగేట్టిదేనని తెలిపారు.

జోరిన్ కోర్కెపైనే ఈఉభయుల సమావేశం జరిగింది. గతవారం కాంగోపై రష్యా భద్రతామండలిసమావేశాన్ని జరిపించినందుకు జోరిన్ తనతో ఎట్టి మూపణల కోరలేదని అట్టి అవసరంగూడా లేదని అదౌలాఅన్నారు. భద్రతామండలి సమావేశాన్ని గూర్చి సోవియట్ దృక్పథాన్ని జోరిన్‌తో మాట్లాడినమీదట తాము అవగాహన చేసుకున్నామన్నారు అదౌలా భద్రతామండలి సమావేశాన్నిగూర్చి ఉన్నట్టి దురభిప్రాయాలుదూరంచేయబడినవన్నారు.

కొత్తరకం దూరదర్శిని

మాస్కో, ఫిబ్రవరి 5

లెనిన్‌గ్రాడ్‌లోని ఆప్టికల్-మెకానికల్ యంత్రాగారం ఒక కొత్తరకము దూరదర్శిని నిర్మిస్తున్నది. దానిని యెక్కడికి కావాలంటే అక్కడికి సునాయాసంగా తీసుకొనిపోవచ్చును

ఈరకం దూరదర్శినికి ప్రత్యేకమైన స్తంభాల అవసరం ఉండదు. యింతకంటే ప్రధానమైన విషయం యేమిటంటే యీదూరదర్శిని సూర్యమండలంలోని పేలుళ్ళ ఛాయాచిత్రాలను తీయటమే గాక, అదే సమయములో కిరణాల విశ్లేషణను కూడా జరుపుతుంది. సూర్యగోళంలో యే రసాయనిక పదార్థాలు మండుతున్నాయో, అవి యెంతెంతగా ఉన్నాయో విజ్ఞాన శాస్త్రవేత్తలు అప్పటికప్పుడే తెల్పగలుగుతారు.

ఇదే యంత్రాగారం చంద్రమండలం గ్రహాల యొక్క ఛాయాచిత్రాలను తీసే ఒక కొత్తకెమేరాను కూడా తయారు చేస్తున్నది.

లైవ్ రైటింగ్ ప్రాక్టికల్ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5

లైవ్ రైటింగ్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 8వ తేదీనుండి 10వ తేదీవరకు మలక్‌పేట గవర్నమెంటు స్కూల్ ఆఫ్ కామర్స్‌లో జరుగుతాయి.

జంటనగరాలలోని గుర్తించబడిన సాంకేతిక విద్యాసంస్థలవారు, ప్రాక్టికల్ పరీక్షల తేదీలు, సమయముల పూర్తి వివరాలు గవర్నమెంటు స్కూల్ ఆఫ్ కామర్స్‌లో పొందవచ్చునని సాంకేతిక విద్య డైరెక్టరు తెలియజేస్తున్నాడు.

బలహీనమైన గుండెలు

బాగాపనిచేయించటానికి విద్యుత్‌యంత్రం

మాస్కో, ఫిబ్రవరి 5

ఎకడమీషియన్ అలెగ్జాండర్ బకులేవ్ అధిపత్యం వహిస్తున్న మాస్కో రెండవ వైద్య సంస్థలో బలహీనమైన గుండెను బాగాపనిచేయించటానికి ఒక ప్రత్యేకమైనవిద్యుత్‌యంత్రం ఉపయోగింపబడుతున్నది.

"ఎలక్ట్రికల్ స్టిమ్యులేటర్" అనబడే యీ యంత్రం యెంత చక్కగా పనిచేస్తుందో ఇటీవల అతి ప్రమాదకరమయిన స్థితిలో ఒక రోగి వైద్యాలయానికి తీసుకొని రాబడినప్పుడు రుజువయింది. అతనిగుండె అతి మెల్లగా - నిముషానికి 28.30 మార్లుమాత్రమే - కొట్టుకొనసాగింది ఒక్కొక్క సమయంలో కొట్టుకోవటమే ఆగిపోతూ ఆ సమయంలో రోగి స్పృహ తప్పిపోతూ ఉండటం కూడా జరుగుతూ ఉండేది మందుల ప్రయోగంవల్ల యేమీ లాభం లేకపోయింది కాని ఎలక్ట్రికల్ స్టిమ్యులేటర్‌ను ఉపయోగించగానే గుండె మామూలుగాకొట్టుకొనటం మొదలు పెట్టింది.

కౌనాస్ వైద్య విద్యాసంస్థలో డిజైను చేయబడిన ఒక సెమికండక్టర్ యంత్ర పరికరం యీ రోగి చికిత్సకు ఉపయోగింపబడింది.

ఆపరేషన్‌తో యీచికిత్సప్రారంభమయింది జుర్గిస్ బ్రెడికిస్ అనే ఒక యువక శాస్త్రవైద్యుడు రోగికి గుండెకు సమీపంలో పక్కటెముకలమధ్య ఒక కాటు పెట్టి గుండె కండరాలకు సన్నటి ఎలక్ట్రోడులను తగిలించాడు. అటుతర్వాత ఎలక్ట్రోడుల రెండవ కొసలు యంత్ర పరికరానికి తగిలించబడ్డాయి. అలా చేయటంతో గుండె మామూలుగా పనిచేయటం మొదలు పెట్టింది.

ఎలక్ట్రోడులను లోపలికిప్రవేశపెట్టటానికి జరపవలసిన శస్త్రచికిత్సచాలా సులువైనదనీ, చాలా జబ్బుగా ఉన్నవారికూడాయిటువంటిశస్త్రచికిత్సలోను కావచ్చునని యీ విషయంలో అనుభవం కలవారు అంటున్నారు. రోగులకు ఎలక్ట్రికల్ స్టిమ్యులేటర్ చాలా కాలం ఉపయోగించినా, వారి గుండె పనిచేయటంలో యే లాంటి లోటుపాట్లు రావు.

ఈ యంత్రాన్ని గుండె మెల్లగా కొట్టుకొంటున్నప్పుడు మాత్రమే ఉపయోగించాలి గుండె జోరుగా కొట్టుకొంటున్నప్పుడు ఉపయోగించకూడదు.

గుండె జబ్బును కలిగిఉన్నవారికి చికిత్స జరుపటానికి యీ యంత్ర పరికరం యెంతయినా ఉపయోగపడుతుందని ఎకడమిషియన్ బకులేవ్ టాస్ విలేఖరితో మాట్లాడుతూ తెలియజేశారు.

ఈరకం యంత్రపరికరాలు అప్పుడే వైద్యమ చికిత్సా కేంద్రాలలో ఉపయోగింపబడుతున్నాయి. మాస్కోలోని విష్నేవ్‌స్కీ శస్త్రచికిత్సాలయములో, గుండెపై శస్త్రచికిత్స జరపితర్వాత దానిని మళ్ళీ మామూలుగా పనిచేసేటట్టు చేయటానికి యీ యంత్ర పరికరం ఉపయోగింపబడుతున్నది.

ఈ రంగంలోని ప్రవీణులిప్పుడు యెక్కడికి కావాలంటే అక్కడికి సులువుగా తీసుకొనిపోవటానికీలుగా ఉండే సెమికండక్టర్ ఎలక్ట్రికల్ స్టిమ్యులేటర్లను తయారు చేయటంలో నిమగ్నులయి ఉన్నారు. జేబుగడియారమంత పరిమాణములో ఉండే యీ యంత్ర పరికరము రోగి శరీరంలోకి ఎలక్ట్రోడులతో పాటు ప్రవేశపెట్టబడుతుంది. —...

పాఠశాలల తోటల కార్యక్రమం

ఉపాధ్యాయుల శిక్షణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5

12 బ్లాకులలోని పాఠశాల ఉపాధ్యాయులకు తోటల రక్షణలో శిక్షణ ఇవ్వబడినది. 1960-61 సంవత్సరంలో 4 బ్లాకులలోను 1961-62 సంవత్సరములో 8 బ్లాకులలోను ఈ శిక్షణ పూర్తయినదని తెలుస్తున్నది. 10బ్లాకులలోని అన్ని గ్రామ పాఠశాలలలో, తోటలకై భూములు ప్రత్యేకించబడినవి ఇంకా కొన్ని గ్రామాలలో భూములు ప్రత్యేకించబడుచున్నవి.

ఈ పాఠశాల తోటల కార్యక్రమం క్రింద ఇంతవరకు 2) ఆయిల్ ఇంజన్లు 15 విద్యుత్ మోటార్లు తీసుకొనబడినవి.

రాష్ట్రపతి ఆరోగ్యం

అభివృద్ధి స్థితిలో ఉన్నదని డాక్టర్ల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ల బృందము రాజేంద్రప్రసాద్ ఆరోగ్య పరిస్థితిలో గమనార్హమైన మార్పు కాన్పిస్తున్నదని ప్రకటిస్తున్నారు.

గత జులైలో రాష్ట్రపతి జబ్బుపడినప్పటినుండి డాక్టర్ల బృందము అప్పుడప్పుడు రాష్ట్రపతి ఆరోగ్యాన్ని పరిశీలిస్తున్నది.

వీరి కంటి జబ్బు పూర్తిగా నయం కావడానికి ఇంకా కొన్ని రోజులు పడుతుంది.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్సు ఆఫ్ మేనేజిమెంటు

కలకత్తా-అహ్మదాబాద్‌లలో నెలకొల్పబడుతాయని ప్రొఫెసర్ కబీర్

కలకత్తా, ఫిబ్రవరి 5

కలకత్తాలో ఒకటి అహ్మదాబాద్‌లో ఒకటి ఇండియన్ మేనేజిమెంట్ ఇన్‌స్టిట్యూట్‌లు ఏర్పరచబడుతవని. కేంద్ర శాస్త్రీయ పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ఈ విషయాన్ని తెలిపారు వచ్చే అక్టోబర్ లేక సెప్టెంబర్ నెల నుండి ఈ ఇన్‌స్టిట్యూట్‌లు పనిచేయ ప్రారంభిస్తాయి

ఒక ప్రయివేటు సంస్థయొక్క మేనేజిమెంట్ శిక్షణ మరియు సలహా సర్వీసుకు ప్రారంభోత్సవంచేస్తూ ప్రొఫెసర్ కబీర్ ఈ ఆధునిక యుగములో ప్రజలు జీవికపు ప్రతి రంగంలోను శాస్త్రీయ పద్ధతుల ప్రవేశపెట్టదలుస్తున్నారని క్రమబద్ధం చేయదలుస్తున్నారనిఅన్నారు. మేనేజిమెంట్‌లో శిక్షణ నేటి అవశ్యకత అని దీనిని గూర్చి ప్రత్యేకంగా వివరించాల్సిన అవసరం లేదని అన్నారు.

ప్రపంచమంతా తక్కువవ్యయంతో సమర్థతతో ఎక్కువ ఉత్పత్తిని చేయాలన్న తత్వప్రబలుతున్నందున సమర్థులయిన నిర్వాహకులు కావలసిఉన్నారని వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించుటకు మేనేజర్లు సూపర్‌వైజర్లు వర్కర్లకు శిక్షణ అవసరమని ప్రొఫెసర్ కబీర్ తెలిపారు.

—...

త్రివేంద్రంలో సైనిక పాఠశాల

శ్రీకృష్ణమీనన్ ప్రారంభోత్సవం

త్రివేంద్రం, ఫిబ్రవరి 5

ఇక్కడికి 11 మైళ్ళ దూరములో నున్న కాజాకూటం గ్రామములో ఒక సైనిక పాఠశాలకు కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు శంకుస్థాపన చేశారు ఈ పాఠశాలలో 550 మంది విద్యార్థుల చేర్చుటకు సౌకర్యము కలదు.

త్రివేంద్రానికి చెందిన పంగోడె, పర్ణ మిలటరీ బ్యారక్స్‌లలో తాత్కాలికంగా పాఠశాల ఇదివరకే పనిచేయ ప్రారంభించింది

సైనిక పాఠశాలలలో ఉన్న తప్పాయికి చెందిన విద్యను నేర్పి వారికి పౌరసత్వము, నాయకత్వ గుణము అలవడునట్లు శిక్షణ నివ్వాలని ఆశిస్తున్నానని శ్రీకృష్ణమీనన్ అన్నారు.

.....

రూర్కేలాలో గ్యాస్ ప్రభావానికిగురై ఇరువురి మృతి

రూర్కేలా, ఫిబ్రవరి 5

గత శనివారమునాడు రూర్‌కేలా ఉక్కు ఫ్యాక్టరీలో విషవాయు ప్రభావానికి గురైన కార్మికులలో ఇద్దరు ఆస్పత్రిలో మరణించారు. మరో తొమ్మిది మందికి ఆస్పత్రిలో చికిత్స జరుగుచున్నది రెండవ కొలిమివద్ద ఒక గ్యాస్ పైప్‌ను శుభ్రము చేస్తుండగా ఒక కలాసి ఒక సూపర్‌వైజర్ ఆ గ్యాస్‌కు లోనయి పడిపోయి కొద్ది నేపట్లో అసువుల బాశారు. వీరి సహాయానికై వెళ్ళిన తొమ్మిది మంది స్పృహతప్పి పడిపోయారు. వీరికి చికిత్స జరుగుతున్నది.

.....

పెట్రోలు ఇతర ఇంధనాలు

ఇగిరి పోకుండా సంరక్షణ

మాస్కో, ఫిబ్రవరి 5

పెట్రోలు మొదలైన ఇంధనాలను నిలవచేసి ఉంచేటప్పుడు అవి ఇగిరిపోకుండా ఉండేట్టు చేయటానికి కొందరు సోవియట్ ప్రవీణులు ఒక కొత్త పద్ధతిని రూపొందించారు. ఈ పద్ధతిని ఉపయోగిస్తే నిలువ ఉంచిన పెట్రోలు మొదలైన ఇంధనాలు ఇగిరి పోవటం పూర్తిగా తగ్గిపోతుంది.

ఇది చాలసులభమైన పద్ధతి. నిలువ చేయబడిన పెట్రోలు లేదా ఇతర ఇంధనాలపైన ప్రత్యేకంగా తయారు చేయబడిన ఒక ద్రవంయొక్క పొర యేర్పాటు చేయబడుతుంది. ఈద్రవం పాటాష్ ఆమ్లపుకొవ్వు నీరు, నత్రజని మొదలైన వాటితో తయారవుతుంది

...—

రాష్ట్ర ఎన్. జి. ఓల కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 5

రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగులు 4 వ తరగతి సిబ్బంది సంఘాల కార్యవర్గాల సమావేశాలు యీనెల 8 వ తేదీన జరిగాయి ప్రభుత్వోద్యోగుల కనీసకోర్కెల విషయంలో రాష్ట్ర మంత్రిమండలి గతనెల 27 వ జరిగిన సమావేశంలో అనుసరించిన వైఖరి దృష్ట్యా ఏర్పడిన పరిస్థితులను సమీక్షించారు,

పోలీసులు, అధికార్లు కాంగ్రెసుకు భయపడుతున్నారట

ఇది పర్మిట్లు లైసెన్సుల రాజ్యమని రాజాజీ విమర్శ

నెల్లూరు, ఫిబ్రవరి 5

పూర్వకాలములో ప్రజలు పోలీసులకు భయపడేవారని ఇప్పుడు పోలీసులు అధికార్లు కాంగ్రెసు వారులకు భయపడుతున్నారని స్వతంత్రపార్టీ స్థాపకనాయకుడు శ్రీసి రాజాగోపాలాచారి నిన్న అన్నారు. నెల్లూరుజిల్లా కావలిలో ఒక సభలో ప్రసంగిస్తూ పూర్వము ఎన్నో కులాలు ఉండేవని ఇప్పుడు దేశములోనెల్లా పెద్దకులం కాంగ్రెసు దే నన్నారు.

పూర్వము తల్లితండ్రులు తమ పిల్లలకు బాగా విద్యాబుద్ధులు రావడానికై ఉపాధ్యాయులను వారిని కొట్టమనేవారు ఇప్పుడు అదే విధముగా తమ బలీయమైన ఓటులో కాంగ్రెసు యొక్క పర్మిటులు మరియు లైసెన్సుల రాజ్యాన్ని దెబ్బ తీయాలని రాజాజీ అన్నారు.

ఇరువది ఐదు సంవత్సరాల క్రితం అప్పటి యువకుడగు శ్రీ గోపాల్ రెడ్డిని నేను మంత్రిగా చేశాను కాని ఇప్పుడు అతనుపర్మిట్లు మరియు లైసెన్సుల రాజ్యపు సభ్యుడు. అతనిపట్ల నాకు అభిమానమున్నా, ఈఎన్నికల్లో ప్రజలు అతన్ని ఓడించాలనే కోరుతున్నాను అని రాజాజీ చెప్పారు.

ఆరువది సంవత్సరాలు నేను కాంగ్రెసులో పనిచేశాను. ఆరోజులలో ఖద్దరుకు గాంధీటోపికి విలువ ఉండేది. ఈరోజులలో ఆవిలువ వానికిలేకుండాపోయింది అని అన్నారు.

రాజాజీ ఇంగ్లీషులో చేసిన ఉపన్యాసాన్ని స్వతంత్రపార్టీ వాయకుడు గౌతులచ్చన్న తెలుగులోకి అనువదించాడు.

—...

డామన్ అభివృద్ధికి పథకముల తయారీ

డామన్, ఫిబ్రవరి 5

డామన్‌కై ప్రాతిపదిక అభివృద్ధి పథకమును తయారు చేస్తున్నట్లు. గోవా గవర్నర్ మేజర్ జనరల్ కె పి. కాండెత్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

మిలటరీ గవర్నరు తమ ప్రత్యేక సలహాదారు జి. కె హోండూ మరియు ప్రతిశాఖలవారు పాల్. జె.డి ఫెనాయుక్తముగా డామన్‌కు విమానంలో వెళ్ళుతూ, ప్రతి శాఖ విశేషములతో పై విషయాన్ని వెల్లడించారు.

డామన్‌లో పరిశ్రమలను నెలకొల్పవలసిందిగా పారిశ్రామిక వేత్తలకు విజ్ఞప్తిచేస్తూ, విదేశ పారిశ్రామిక వేత్తలుకూడా డామన్‌లో పరిశ్రమల స్థాపనకు రాగలరని ఆశించుతున్నామన్నారు.

పరిపాలకవర్గముతో సంప్రదించిన తరువాత పరిశ్రమలు ప్రారంభించుటకు ప్రతిపాదనలు చేయబడుతాయన్నారు

మాజీ పోర్చుగీసు పరిపాలన క్రింద ఉన్న వ్యాపారస్తులు, కర్షకులు మరియు అధికారులు శ్రీ కాండెత్‌ను కలిసి తమ కష్టనష్టములను వివరించారు.

.....

ఓటర్ల గుర్తింపు పత్రాలు

నినాదాలు ఉండరాదని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

ఎన్నికల సందర్భంలో అభ్యర్థులు ఓటర్లకు ఇచ్చే అనధికార గుర్తింపు పత్రాలలో ఏ సమాచారం చేర్చాలి, ఏది చేర్చకూడదు అన్న విషయంపై సందేహాలు వెలిబుచ్చడం జరిగినదనీ, ఓటర్లజాబితాప్రకారంవోటరుయొక్క వరుససంఖ్య, భాగం యొక్క సంఖ్య విడిగాఇవ్వాలనీ, ఓటరు యొక్క పేరు పోలింగు స్టేషను యొక్క పేరు, వరుస సంఖ్యకూడా ఇస్తే ప్రయోజకరంగా వుంటుందనీ ఎన్నికల కమిషన్ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అగుర్తింపు పత్రాలపైని అభ్యర్థి లేక ఆయన పార్టీయొక్క లేక అభ్యర్థికి కేటాయించిన ఎన్నికల చిహ్నం యొక్కముద్ర వేసినా అభ్యంతరము లేదనీ అయితే ఎన్నికల నినాదాలు, ఫలానిఅభ్యర్థి లేక ఫలానా పార్టికి ఓటు చేయాలన్న విజ్ఞప్తులు మాత్రము వుండరాదనీ స్పష్టం చేయబడింది

.....

కనుపించని సూర్యగ్రహణం

జబల్‌పూర్‌లో గంగాస్నానాలు

జబల్‌పూర్, ఫిబ్రవరి 5

భారతదేశంలో కనుపించని సూర్యగ్రహణము పందర్భముగా, నేడిక్కడ చాలామంది గంగాస్నానాలు చేశారు.

అనేకచోట్ల జరుగుతున్న ప్రార్థనలు యజ్ఞాలు అష్టగ్రహకూటపు మూడవ దినమువరకుకొనసాగించబడుతుందని వి.

క్షయ చికిత్సకు రిఫెషర్ కోర్సు

ఈనెల 2న వైద్యశాఖ డైరెక్టర్‌చే ప్రారంభోత్సవము

హైదరాబాదు, ఫిబ్రవరి 5

క్షయ,హృదయ రోగాల ఇన్‌స్టిట్యూట్‌లో యీ నెల 2 వ తేదీన స్వల్ప వ్యవధి పోస్టు గ్రాడ్యుయేట్ రిఫెషర్ కోర్సునకు ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టర్ శ్రీ కె. ఎస్ రావు ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రప్రదేశ్ క్షయ సంఘాధ్యక్షుడు ఈ కోర్సులో రాష్ట్రమునుండే గాక యితర రాష్ట్రాలనుండి కూడ డాక్టర్లు పాల్గొంటున్నారు

పశ్చిమ దేశాలలో అదుపులోకి తేలకిన క్షయవ్యాధిని మన దేశములో యింకా అరికట్టలేదని డాక్టర్ ఎమ్ కె రావుఅన్నారు. ప్రజలు, వైద్యులు క్షయవ్యాధిపట్ల తోడ్పాటులేనిదే వ్యాధి నరికట్టుట సాధ్యం కాదని ఆయన చెప్పారు.

పిల్లలకు బి. సి. జి టీకాలువేయించాలని ఆయన కోరారు. అనుకున్న రీతి క్షయ వైద్యశాలలు నెలకొల్పబడలేదని, ఉన్న కొద్ది కూడ మంచి స్థాయిలో లేవని, మొబైల్ వైద్యశాలలద్వారా ప్రాథమిక వైద్య కేంద్రాలలో కూడ చికిత్సావకాశాలు కల్పించాలని ఆయన తెలిపారు.

క్షయ నివారణకు వెంటనే చికిత్స అవసరం అధునాతన మందులను ప్రతి డాక్టరుకు లభ్యంకావేని వీరలకు అందుబాటులో నుండేట్లు చూడాలి. ప్రతి డాక్టరు క్షయ వ్యాధి చికిత్స తెలిసియుండాలి అన్నారు డా॥ రావు వ్యాధివారణకు ఆర్థికతదితర చిక్కులేవైతే వున్నవో తొలగింప బడాలని ఆయన చెప్పారు. —...

ఎగ్జిబిషన్‌లో అటవీశాఖవారిస్టాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 5

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో నెలకొల్పబడిన అటవీశాఖస్టాలు వేలాది ప్రజలను ఆకర్షిస్తున్నది

భారత దేశంలో శాస్త్రీయ పద్ధతిలో అటవీ అభివృద్ధి వార్షికోత్సవములు ఈ మధ్య జరుపుకొనబడినవి ఈ శాలలో; వార్షికోత్సవములకు సంబంధించినవివరాలను పొందుపరిచారు

అటవీశాఖ అభివృద్ధి పనులను ఫొటోలయుక్తంగా ప్రదర్శిస్తున్నారు. అడవులులేని ప్రదేశములుమరియుఅడవులుగల ప్రదేశముల యొక్క భేదమును చక్కగా బోధపడునట్లు ఒక మోడల్‌ను తయారు చేశారు. యిది ప్రజలను ఆకర్షిస్తున్నది ప్రజలఉపయోగార్థము, అడవులవల్ల లాభము వాటి ఉత్పత్తిని విశదీకరించుఅనేకఅందమైన చార్టులు ఈ స్టాలులోకలవు. ——

నెల్లూరులో హర్తాళ్

నెల్లూరు, ఫిబ్రవరి 5

కూరగాయల మార్కెటులోపల నెల్లూరులో అన్నిబజారులలోని ఆర్ కళాశాల విద్యార్థుల పిలుపుపు అనుసరించి నేడు హర్తాళం జరుపబడింది

నేడు దుకాణాల మూసివేయవలసిందిగా విద్యార్థులు వీధులలో తిరుగుతూ దుకాణపు యజమానులతో రాయి. నేటి మధ్యాహ్నము వరకు అనుగురు విద్యార్థులు పోలీసులచే అరెస్టు చేయబడినారు.

గత 55రోజులనుండి ఆర్. కళాశాల విద్యార్థులు తిరుపతి విశ్వవిద్యాలయ ఇతర అనుబంధ కళాశాలల విద్యార్థులతోపాటు సమ్మె జరుపుతున్నారు. ——

ఓసేకోరా అరెస్టు

కుట్రకేసు సందర్భములో

కోలంబో, ఫిబ్రవరి 5

మాజీప్రధానమంత్రి కి. సే బండారు నాయకేను చంపుటకు ఉపయోగించిన ఆయుధం స్వంతదారుడు ఓసేకోరాను, గతవారము జరిగిన కుట్ర సందర్భముగా అరెస్టు చేశారు.

జనవరి 27వ రాత్రి ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు చేసిన కుట్రదారులలో ఇతను ఇరువదవ నాలవ వాడు.

బండారునాయకే హత్యకేసుతో సంబంధమున్నఅనురాడినిల్వాను విచారణ జరిపి సుప్రీంకోర్టువిడుదలచేసినది

భారత కమ్యూనిస్టు అనుసరిస్తున్న విధానాన్ని విమర్శించారు. యింతవరకు భారత రక్షణ మంత్రి కృష్ణమీనన్ చైనామనపై దురాక్రమణ జరిపింది అని అనలేదన్నారు. ...—

నిజామాబాద్ జిల్లాలో కమ్యూనిస్టుల రాజీనామాలు

నిజామాబాద్, ఫిబ్రవరి 5

నిజామాబాద్ జిల్లా ప్రముఖ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ నర్సాగౌడు మరియు కొంతమంది కార్యకర్తలు కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా చేసి బాలకొండ నియోజక వర్గము నుండి పోటీచేయుచున్న స్వతంత్ర అభ్యర్థి శ్రీ శ్రీధర్ శాస్త్రిని బలపరుస్తున్నట్లు తెలియుచున్నది. ఈ నియోజకవర్గములో పోటీ చేయుచున్న కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నర్సారెడ్డి బలము తగ్గుముఖము పట్టినట్లుగావార్తలు చేరాయి. (మా. వి)

మావద్ద దొరకుగ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 187 పేజీలు) } రూ. 8 మాత్రమే

2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 8 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు - నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 811 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
ఐమీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

హృదయాన్ని ఉద్రేకంతో ఉప్పొంగచేసే ఉత్తమ చారిత్రాత్మక పోరాటం

గణేశ్ ప్రసాద్ మూవీస్ వారి

ఖడ్గవీరుడు

మాటలు పాటలు: ఆరుద్ర
దర్శకుడు: రఘునాథ్.

తా: శివాజీగణేశన్, జమున, శ్రీరామ్, కన్నాంబ, సంధ్య, సరోజ, వాగయ్య, వీరప్ప మొ॥

రహత్ మహల్ — ముషీరాబాద్, హైదరాబాద్
రీగల్ సినీమా — కైరతాబాద్, హైదరాబాద్

ఆటలు: 6-00 మరియు 9-30.

—శ్రీ ఫిలిమ్స్ విడుదల.

4 వ మహత్తర సంయుక్త వారము

జగ్గయ్య సమర్పించుచున్న జాగృతి చిత్రా వారి

పదండి ముందుకు

తారాగణం:- జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య, కాంతారావు, కె. వి. ఎస్. శర్మ, సి. ఎస్. ఆర్, ఎస్. వి రంగారావు, జి.వరలక్ష్మి, హేమలత, రాజసులోచన, కొత్తగా ప్రవేశపెట్టబడిన బాలనటుడు సురేష్, (హైదరాబాద్ నుండి)

దర్శకత్వం: వి. మధుసూదన్‌రావు. సంగీతం: కోదండపాణి.

సాగర్ — హైదరాబాదు 2-30, 6-00, 9-30
చిత్రా — సికిందరాబాద్. 6-00, 9-30

లక్ష్మి వరంగల్, ప్రభాత్ - ఖమ్మం.

—జాతీ ఫిలిమ్స్ విడుదల

విద్యాశాఖ- ఆంధ్రప్రదేశ్

ప్రకటన

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో ఒక తెలుగు ప్రూఫ్‌రీడరు ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఈ ఉద్యోగం తాత్కాలికమైనది. ఉద్యోగం స్కేలు రూ. 80-4-110-5-150-7½-200.

పై ఉద్యోగానికి దరఖాస్తులు పంపే అభ్యర్థులు దిగువ అర్హతలు కలిగిఉండాలి.

1. గుర్తించబడి



అమెరికాలో విద్యార్థుల జీవితంగురించి ఈ క్రింద పేర్కొన్న కొన్ని అంశాలవంటివి తెల్పే ప్రదర్శనం:

- విద్యార్థుల మధ్య మైత్రిని పెంపొందించి, వారి యోగక్షేమాలకై కృషిచేయడం
- విద్యార్థులు, ఉపాధ్యాయులు చనువుగా ఉండడం
- విద్యార్థులు సమర్థులయేటట్టు చేయడం
- విద్యార్థి ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం

ఆలిండియా
ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ గ్రౌండులో
(కాంగ్రెస్ పెండాల్‌లో)
నుంచి 12 వరకు
రోజుంతాలం 4 నుంచి 8 గం.

ఫిబ్రవరి 9 నుండి విడుదల

అనేక విశేష చిత్రముల సమర్పించిన బి. ఆర్. పంతులు నిర్మాణం, దర్శకత్వములో మరొక మహత్తర చిత్రం

పద్మిని పిక్చర్స్ వారి:

గాలిమేడలు



తా: ఎన్. టి. రామారావు, జగ్గయ్య, రమణారెడ్డి, ఎస్. వి. రంగారావు
దేవిక, బాలసరస్వతి

నిర్మాత దర్శకుడు: బి.ఆర్.పంతులు — సంగీతం: టి. జి. లింగప్ప

ఒకే ప్రధాన యము:

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్ — రామా వరంగల్

—విజయ విడుదల

రాజ్‌కమల్స్-
టెక్నికలర్

శ్రీ కృష్ణ

రాజకమల్ చిత్ర

దర్శకత్వం: వి. శాంతారాం.

ఆస్కార్ వరల్డు అవార్డుకు ఎన్నుకోబడిన తొలి మరియు ఏకైక చిత్రం

ఇప్పుడు 4 వ వారము

బసంత్ టాకీస్

హైదరాబాద్.

రోజూ 3 ఆటలు: 2-30, 6-00 9 30

4 వ సంయుక్త వారం!

భాస్కర్ ప్రొడక్షన్స్ వారి బ్రహ్మాండమైన పౌరాణిక చిత్రం..

మోహినీ రుక్మాంగద

(ఏకాదశి మహాత్మ్యం)

తా॥ జమున, బాలయ్య, రేలంగి సూర్యకాంతం, బాలసరస్వతి. శాంతారావు, కృష్ణకుమారి.

అశోక్ - హైద్రాబాద్
మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

రాజరాజేశ్వరి వెంకటలక్ష్మి
వరంగల్ ఖమ్మంమెట్టు

—ఈస్టిండియా రిలీజ్.

మంగళ, బుధ, గురువారములవరకు

ప్రతి రోజు
మ॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీ

రేచుక్క పగటిచుక్క

తా: ఎన్. టి. రామారావు, జానకి, రేలంగి, ఎస్. వి. రంగారావు

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్

Nima.

లేఖాముఖం

లైబ్రేరియనులేని బాన్సువాడ బ్రాంచి లైబ్రరి

ఆర్యా!

బాన్సువాడలో విద్యాశాఖచే బ్రాంచి లైబ్రరీయేర్పాటుచేసి దాదాపు రెండు సంవత్సరములయినది దీని నిర్వహణ బాధ్యత ఇన్చార్జి డిప్యూటి యిన్‌స్పెక్టరుకు అప్పగించబడుటచే పలు కష్ట ప్రయాసలకులోనై. గ్రామ మునిసిపాలిటీనుండి చక్కటి భవనం సంపాదించి, లైబ్రరీ సక్రమముగా ఉపయోగపడునట్లు చేయుచున్నాడు.

ఇంతవరకు లైబ్రేరియన్ మరి అటెండర్ల నియామకము కానప్పటికి తనపద్ద పనిచేయుచున్న అటెండరుచే సాయంత్రం వాల్గుగంటలనుండి మాత్రము లైబ్రరీ తెరచియుంచునట్లు యేర్పాటుచేసి. లైబ్రరీ సక్రమముగా ప్రజలకుపయోగపడుచుండునట్లు చేయుచున్నాడు. ఈ విషయాన్ని గురించి మూడునెలలక్రితం లైబ్రరీ డైరెక్టరు రాఘవరెడ్డిగారుకూడ యిక్కడకు తనిఖీకొరకువచ్చి. వెంట లైబ్రేరియనును యేర్పాటుచేయుటకు జిల్లా డి. ఇ. ఓ. గారికి వ్రాస్తానని చెప్పి వారు కాని యింతవరకు అటువంటి యేర్పాటేమియు జరుగలేదు. డి. ఇ. ఓ. గారికి యీ విషయాన్ని గురించి డిప్యూటిఇన్‌స్పెక్టరు వ్రాసి నప్పటికి యింతవరకు ఆయన శ్రద్ధ తీసుకొన్నట్లులేదు ప్రభుత్వముచేయు ప్రతిపని ఆరంభ శూరత్వమువలె నుండును! లైబ్రేరియను ఉన్న చో ఉదయముపూటకూడ లైబ్రరి తెరచి యుంచుటవలన ప్రజలకు ఇతోధిక లాభము లైబ్రరీవలన కలుగును. వెంటనే లైబ్రరీల డైరెక్టరుగారు, మరియు డి ఇ ఓ. గారు శ్రద్ధ దీసి కొని బాన్సువాడకు లైబ్రేరియను మరియు అటెండర్లనునియమించగలరు లకై మనవిచేయుచున్నాను.

ఇట్లు
యస్. కాళిదాస్,
బాన్సువాడ.

138 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగవిచారణ

ప్రత్యేక పోలీసు సంస్థ మాసిక నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

21 మంది గెజిటెడ్ ఆఫీసర్లతో సహా 138 మంది ప్రభుత్వోద్యోగులపై ప్రత్యేకపోలీసుసంస్థ1961 డిసెంబరులో బహిరంగ విచారణయేర్పాటుచేసింది.

గెజెటెడ్ ఆఫీసర్లు వీరు: ఇద్దరు కమిషన్ ఆఫీసర్లూ, మరో రక్షణ మంత్రిత్వశాఖోద్యోగి; నిర్మాణ, గృహనిర్మాణ, సరఫరా మంత్రిత్వ శాఖోద్యోగులు ఆరుగురు; ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఉక్కు, గనులూ, ఇంధన మంత్రిత్వశాఖ ఉద్యోగులు తలా ముగ్గురూ; కేంద్ర పాలిత ప్రాంతాల ఉద్యోగులు ఇద్దరూ; రైల్వే మంత్రిత్వ శాఖ, దేశీయాంగ మంత్రిత్వ శాఖ, ఆరోగ్య మంత్రిత్వ శాఖ, వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ఉద్యోగులు తలా ఒకరూ.

లంచం పడుతూ వుండగా ముగ్గురు ప్రభుత్వోద్యోగులను (వారిలో ఇద్దరు రైల్వే మంత్రిత్వ శాఖ ఉద్యోగులూ, ఒకరు కేంద్ర ఎక్సైజు శాఖోద్యోగి) పట్టుకున్నారు.

సమీక్షా కాలంలో ఒక గెజెటెడ్ ఆఫీసరుతో సహా 24 మంది ప్రభుత్వోద్యోగులూ, 88 మంది ప్రైవేటు వ్యక్తులకూ మూడేళ్ళ వరకూ జైలు శిక్ష మొత్తం రు. 71,082 ల జరిమానాలూ విధించారు

సొమ్ము కాజేసినందుకుగాను జాతీయ సైనిక విద్యార్థిదళములో నాల్గవ బీహారు దళం మాజీ కమాండింగ్ ఆఫీసరయిన ఒక మేజరుకు రెండేళ్ళు జైలు శిక్ష, రు. 2 వేల జరిమానా అదే దళంలో లోవర్ డివిజన్ గుమాస్తాగా పనిచేస్తున్న లక్ష్మణ్ సింగ్‌కు అదే నేరానికి మూడేళ్ళ జైలు శిక్ష విధించారు.

కస్టమ్స్ హౌస్‌లో ప్రివెంటింగ్ ఆఫీసరుగా పనిచేస్తున్న ఎస్. కడగోవన్‌కు రెండేళ్ళు కఠినశిక్ష విధించారు. సింగపూర్ నుంచి వచ్చినప్రయాణీకులు తెచ్చిన సరుకులను సరిగా తనిఖీ చేసి, వాటిపై సుంకం విధించకపోవడము ఆయన నేరం.

కొబ్బరినార వ్యవహార మండలిలో మాజీ పరిచారాధికారి సి. వి. నాయర్ ప్రదర్శకశాల మాజీ సహాయకుడు కె. జి. నాథ్ మూడేళ్ళవరకూవిధిరహిత కాలజైలు శిక్ష మొత్తం రు. 4850 లు జరిమానా విధించారు.

తాను వసూలు చేసిన ప్రీమియమ్ మొత్తాన్ను కాజేసినందుకు జీవితభీమా సంస్థ ఫీల్డ్ ఆఫీసరు, జె. టి. విన్సెంట్‌కు తొమ్మిదినెలల కఠినశిక్ష విధించారు.

అవినీతి నేరాలకు 83 మంది ప్రభుత్వోద్యోగులను ప్రభుత్వ శాఖల ద్వారా శిక్షించడం జరిగింది. అనేక స్థలాలవద్దనుంచి రు. 5762 లు రాబట్టాలని ఆజ్ఞాపించారు.

ముగ్గురిని బర్తరఫ్ చేశారు, ఐదుగురిని ఉద్యోగంలోంచి తొలగించారు. ఒకరి సర్వీసు ఆఖరు చేశారు. 73 మందిని ఇతర విధాల శిక్షించారు.

అవినీతి దుష్ప్రవర్తన నేరాలపై తగు చర్య తీసుకోవలసిందని 127 మంది ప్రభుత్వోద్యోగుల పేర్లను వారి వారి ప్రభుత్వ శాఖలకు తెలియజేశారు. వారిలో 26 మంది గెజెటెడ్ ఆఫీసర్లున్నారు.

ఆంధ్రబ్యాంకు దావాలు

బందరు, ఫిబ్ర 5

ఆంధ్రబ్యాంకు తరపున వకీలుగారు, నీటిమోటు దాఖలు చేసుకొంటానని వాయిదా యిప్పించుమనికోరగా బందరు డిస్ట్రిక్టు మునసబు శ్రీమతి టి. కోటమ్మరెడ్డి 12 వ తేదీకి దావా, పిటిషన్లు విచారణ నిమిత్తం తిరిగి వాయిదా వేసిరి.

ఆచార్యారంగా ప్రసంగం

అఖిలభారత స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ ఆచార్య రంగా గారు మ్యునిసిపల్ పార్కులో రెండుగంటల సేపు స్వతంత్రపార్టీ ఆశయాలు, ప్రణాళికనుగురించి విపులముగ చెప్పుతూ స్వతంత్రపార్టీ అభ్యర్థి డాక్టరు పి. యస్. చలపతిరావుగార్కి పార్లమెంటు అభ్యర్థి గాదిరెడ్డి హనుమంతరావుగార్కి వోటుఇచ్చి గెలిపించవలసినదిగా విజ్ఞప్తిచేస్తూ ఉపన్యసించిరి.

(స్వ. వి.)

పరిగిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

పరిగి, ఫిబ్రవరి 5

తాలూకా కాంగ్రెసు సంఘ ఆధ్వర్యాన యీనెల 1 వ తేదీన ఇక్కడ జరిగిన ఎన్నికల సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరెడ్డి, శ్రీ జంగా రామస్వామి, శ్రీ రామారావులు తమ ప్రసంగాలలో జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికై కృషిచేయవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కాంగ్రెసు ప్రభుత్వంలు పీడిత ప్రజానీకం కొరకు హరిజనుల ప్రగతికి చేసిన కృషిని వక్తలు వివరించి దేశపురోభివృద్ధికై పాటుపడు కాంగ్రెసుసంస్థను బలపర్చవలసిందని ఉద్బోధించారు.

కాంగ్రెస్ అనుసరించేది సామ్యవాద విధానం కాదట

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి విమర్శ

నెల్లూరు, ఫిబ్రవరి 5

ప్రస్తుత కాంగ్రెస్ దుష్పరిపాలన అనుకుంటిరినుండి మనను రక్షించుకొనేందుకై గొడుగులను విప్పాల్సిన సమయమిదని గతరాత్రి యిచట యెన్నికల ప్రచారసభలో స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి అన్నారు.

ప్రజలు మరో 5 సంవత్సరాలు ప్రజలపార్టీకే పాలింపబడాలో లేక గుత్తాధికారులచే పాలింపబడాలో నిర్ణయించాల్సి వుందని ఆయన అన్నారు

ప్రధాని నెహ్రూగాని, కాంగ్రెసుకుగాని, సామ్యవాదమంటేయేమో తెలియదు. కొన్ని పర్యాయాలు పురుషుడు తెలియకుండా స్త్రీ పేమలో పడిపోతాడు అదేరీతి శ్రీ నెహ్రూ సామ్యవాద సిద్ధాంతాలకు దాసుడయ్యాడని ఆయన సామ్యవాదం యెల్లకాలం లైసెన్సు, పర్మిట్లు రాజ్యముండాలనునదేనని రాజాజీ విమర్శించారు.

సామ్యవాదమంటే రాష్ట్రానికి అధికభూమి, విస్తృతాధికారాలుండుట అని ఆయన అన్నారు. స్వతంత్ర పార్టీ ధనికులపార్టీ యనుటను ఆయన ఖండించారు ధనవంతుల పార్టీ అయితే అన్ని నియోజక వర్గాలలో అభ్యర్థులను నిలిపేదన్నారు. కాంగ్రెసులోధనికులు,నవాబులు జాగీర్దార్లు కేరినందున అదియే ధనికులపార్టీ అన్నారు. హరిజనులకు రిజర్వుస్థానాలుండుటవల్ల యితరులు అనియోజక వర్గాల్లో పోటీ చేయవాక్కు కోల్పోయారని శ్రీ రాజాజీ అన్నారు.

దుబ్బాకలో సంతాప సమావేశము

దుబ్బాక, ఫిబ్ర 5

తేది 1-2 1962 రోజున సిద్దిపేట తాలూకాలోగల దుబ్బాక గ్రామములో మండలకాంగ్రెసు కార్యకర్తలందరు సమావేశమయి జీపు ప్రమాదములో దుర్మరణానికి గురిఅయిన శ్రీ ఆర్. నార్సింహారెడ్డిగారిని గురించి తీవ్ర సంతాపము వెల్లడించ ఇడినది కార్యకర్తలంతా రెండు నిమిషాలు వారి ఆత్మశాంతికొరకు మౌనముగా భగవంతుని ప్రార్థించినారు. శ్రీ శ్రీ శ్రీ ఆర్. నార్సింహారెడ్డిగారు మెదక్ జిల్లాకు చెందిన ప్రముఖ కాంగ్రెసు నాయకుడుగా జిల్లా పరిషత్ చైర్మనుగా అమోఘమైన సేవచేసారు. ఈ సమావేశంలో వీరినిగురించి సంతాపమును ప్రకటిస్తూ వీరికుటుంబమునకు సానుభూతి తెల్పబడినది.

ఈ సమావేశములో గౌ॥ శ్రీ వి. బి. రాజు (ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి) గారు కాంగ్రెసు కార్యకర్తల ఉద్దేశించి కాంగ్రెసు పటిష్టత కొరకు కాంగ్రెసు అభ్యర్థిని గెల్పించుటకు కార్యకర్తలంతా పరిపీడితగా పని చేయాలని దేశములో కాంగ్రెసు పరిపాలనతప్ప గత్యంతరము లేదని ప్రబోధించారు కార్యకర్తలంతా జాతీయదృక్పథ దృష్టితో విభేదాల్ని విస్మరించి పనిచేయాలని నిశ్చయించాలి. శ్రీ బి. లింగయ్య యం ఎల్.సి శ్రీ పి. వి. రాజేశ్వరరావు (యం ఎల్.ఎ) శ్రీ యస్, రాజయ్య (మాజీ సమితి ప్రెసిడెంటు) గారలు ప్రసంగించారు. శ్రీ జి. రాజయ్య గారు కార్యకర్తలకు కృతజ్ఞతా వందనములు సమర్పించారు.

గాంధీ వర్ధంతి

తేది 30 జనవరి 1962 రోజున మహాత్మాగాంధి వర్ధంతి సందర్భముగా దుబ్బాక గ్రామమున మండల కాంగ్రెసు కమిటి కార్యాలయంలో సూత్రయజ్ఞము గాంధీ సూత్రములపైన కీర్తనలు జరుపబడినాయి. శారదా మహిళాసంఘ కార్యదర్శిని శ్రీమతి విమలాదేవిగారు గాంధి వర్ధంతి కార్యక్రమములకు విచ్చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెల్పారు.

ప్రేగ్‌లో భారత రాయబారి

న్యూఢిల్లీ, ఫిబ్ర 5

జెకోస్లోవేకియాకు భారత రాయబారిగా నియమితులైన శ్రీ మోహన్ ప్రకాశ్ మధుర్‌తను అధికారనియామక పత్రాలను ఫిబ్రవరి 2వ తేదీన ప్రేగ్‌లో జెకోస్లావేకియా అధ్యక్షులు శ్రీ నావోట్నికి సమర్పించారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, జనవరి 5	
ప్రారంభము	84—00
ముగింపు	84—05

నగర వార్తలు

ఆంధ్ర ఎలిమెంటరీ స్కూలులో రిపబ్లిక్ దినోత్సవం

ఆంధ్ర ఎలిమెంటరీ పాఠశాల ఆవరణమందు భారత రిపబ్లిక్ ఉత్సవము గత నెల 28వ తేదీ ఉదయము జరుపబడినది. శాసన మండలి సభ్యురాలు శ్రీమతి ఇల్లెందుల సరస్వతీదేవి పతాకారోహణము చేసిరి. శాసనసభ సభ్యురాలు శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి (పాఠశాల అధ్యక్షురాలు) రిపబ్లిక్ దినోత్సవము గురించి మాట్లాడిరి. తదుపరి పాఠశాల కార్యదర్శి డాక్టర్ బి. రామరాజు విద్య- సత్పవర్తన గురించి ఉపన్యసించిరి. పాఠశాల విద్యార్థులచే కొన్ని వినోద, నృత్య, గాన కార్యక్రమాలు నిర్వహించబడినవి. డాక్టర్ బి. రామరాజు పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టిరి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వెంకటస్వామి వందన సమర్పణతో సభ ముగిసినది.

చందూరు గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యం

రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రిచే ప్రారంభోత్సవం

నల్లగొండ, ఫిబ్ర 5

నారాయణపూర్ పంచాయతీ సమితికి చెందిన చందూరులో కొత్తగా యేర్పాటు చేయబడ్డ విద్యుత్ సరఫరా సౌకర్యాలకు రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ యిటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు లఘు పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మణ్ తమ ప్రసంగంలో గ్రామీణ పరిశ్రమలు భారీయెత్తున అభివృద్ధి చేసే పథకంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి వీలేర్పడగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కార్యక్రమ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి తమ ఉపన్యాసంలో రెండవ పంచవర్ష ప్రణాళిక కాలములో యీ జిల్లాకు చెందిన 61 గ్రామాలకు విద్యుచ్ఛక్తిసౌకర్యంకల్పించబడిందన్నారు.

రామాయంపేటలో గత నెల 8 వ తేదీనుంచి 17 వ తేదీవరకు భారత సేవక్ సమాజ్ నిర్వహించిన సాంఘిక సేవా శిబిరంలో 45 మంది జిల్లా పరిషత్ హైస్కూలులో చదివే విద్యార్థులు పాల్గొన్నారు. శిబిరం నడచిన కాలములో మొమ్మాయి గూడా రామాయంపేటలను కలుపురోడ్డును శ్రమదానంచేసి మరమ్మత్తు చేయటం జరిగిన.

భువనగిరి సమితికి చెందిన అనంతారంలో ప్రాథమిక పాఠశాలల విద్యార్థుకు యువజన క్లబ్బుల సభ్యులకు క్రీడాపోటీలు నిర్వహించబడినవి. బ్లాక్ అభివృద్ధిశాఖాధికారి పోటీలను ప్రారంభించారు.

జనాభా పరిశీలన శాస్త్రం

శిక్షణకై ఫెలోషిప్పులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

బొంబాయిలోని జనాభా పరిశీలన శాస్త్ర శిక్షణ, పరిశోధన కేంద్రంలో యీ విషయములో ఉన్నత శిక్షణ, పరిశోధన కొరకయి కుటుంబ నియంత్రణ కార్యక్రమము క్రింద భారత ప్రభుత్వము యీ సంవత్సరము నాల్గు ఫెలోషిప్పులు మంజూరు చేశారు ఒక్కొక్క ఫెలోషిప్పు క్రింద శిక్షణార్థికి 8 సంవత్సరాలపాటు నెలకు రు. 250లు చొప్పున ఇస్తారు.

ఈ కేంద్రమునుంచి పట్టభద్రులైన భారతీయులు లేదా గణితశాస్త్రంతో పాటు గణాంక శాస్త్రము, ఆర్థిక శాస్త్రము, సాంఘిక శాస్త్రము, శరీరశాస్త్రము, మనస్తత్వశాస్త్రము, మనుష్యవర్ణనశాస్త్రము ప్రత్యేక అధ్యయన విషయాలుగా ఉన్న ఎమ్ ఎ లేక దానితోసమానమైన డిగ్రీ రీతులో మొదటి తరగతిలో ఉత్తీర్ణులయిన వారు యీ ఫెలోషిప్పులకయి దరఖాస్తుపెట్టుకోడానికి అర్హులు. ప్రత్యేక పరిస్థితులలో ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల దరఖాస్తులు కూడా పరిశీలింపబడతాయి.

అభ్యర్థుల వయస్సు 1961 జూన్ 1 వ తేదీనాటికి 28 సంవత్సరాలకు లోపు ఉండాలి దరఖాస్తులు న్యూఢిల్లీలోని ఆరోగ్యశాఖ డైరెక్టరేటు జనరలు, జనాభా పరిశీలన సలహా సంఘ కార్యదర్శికి 1962 ఫిబ్రవరి 28వ తేదీలోగా పంపుకోవాలి.

జువ్వలపాలెంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజి

తాడేపల్లిగూడెం, ఫిబ్ర 5

జువ్వలపాలెం గ్రామములో గత బుధవారము టెలిఫోన్ ఎక్స్ఛేంజి శాసనసభ్యులు డా॥ జి. ఎస్. రాజు ప్రారంభోత్సవము జరిపారు.



దబీర్‌పురాలో గార్ధభాలకు సంతర్పణ

అష్టగ్రహ కూటమి సందర్భంగా విచిత్ర వితరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5

అష్టగ్రహ కూటమి సందర్భంగా గత శనివారం దబీర్‌పురాలో 250 గాడిదలకు సంతర్పణ జరిగింది. బస్తీ నివాసి శ్రీ పట్కూరి ఈశ్వర్ సా (జమున్ జ్యోతి ఫ్లోర్ మిల్స్) తండ్రి తుది కోర్కెను తీర్చునిమిత్తం నగరంలోని 250 గాడిదలను సమకూర్చి పాదములను కడిగి పుష్పమాలలచే అలంకరించుచేకాక మధుర ఆహారాలను పెట్టారు. (శ్రీ ఈశ్వర్ సా తండ్రి మరణిస్తూ గాడిదల కాళ్ళు కడిగి వాటిని పూజించాల్సిందిగా హితోపదేశ చేశాడట. తండ్రికోరికను తీర్చుటకు వారికి యెప్పుడూ సమయం దొరకలేదు. అష్టగ్రహ కూటమివల్ల ప్రళయం కలిగి తండ్రి కోర్కెను నెరవేర్చకుండా తానుగూడ పోతానేమోనను భయంతో ఆయన శనివారం రోజు నగరంలో లభించిన గాడిదలన్నిటిని దబీర్‌పురాకు రప్పించిసత్కరించారు. గాడిదలను సత్కరించుటేగాక వీదలకు అన్నదానంకూడ చేయించాడు. ఒక్క గాడిదను దబీర్‌పురాకు చేర్చితే 4 అణాల ప్రకారం కూలికూడ యిచ్చాడు.

(మొదటి పేజీ తరువాయి)

రు. నగరంలోని దేవాలయాలలో మాత్రం ఆహారహంభజనలు, కళితులూసాగాయి. తేజ్‌పూర్‌లోకూడా పరిస్థితి మామూలుగానే నడిచింది.

బొంబాయిలో

నేటి ఉదయం బొంబాయిలోవివిధ కార్యాలయాలకు భయాందోళనలతో హాజరైన ఉద్యోగులు సాయంత్రము ఇండ్లకు తిరిగి వచ్చేప్పుడు అష్టగ్రహ కూటమి నివృత్తి జరిగినందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ అష్టగ్రహ కూటమివల్ల భారతదేశంలో వాతావరణ పరిస్థితులు మీదగాని సముద్ర తరంగాలపై గురుత్వాకర్షణశక్తిలో గాని ఏమీ మార్పులేదని బొంబాయి, పూనాల్లోని వాతావరణ శాస్త్రపరిశోధన కేంద్రాల వారు ప్రకటించారు. భయంవల్ల నేడు అనేకకర్మాగారాల్లో కార్మికులు రావలసినంత మంది రాలేదు. నగరంలోని దేవాలయాలలో మాత్రం ఆహారహంభజనలు, కళితులూసాగాయి. తేజ్‌పూర్‌లోకూడా పరిస్థితి మామూలుగానే నడిచింది.

హైదరాబాదులో

అష్టగ్రహ కూటమి నిరుపద్రవంగానే తొలగిపోయినందుకు హైదరాబాద్ నగర ప్రజలు సంతోషం పొందారు. ఆంధ్రప్రదేశ్‌లో 8 పార్టీలు ఎన్నికలలో పోటీ చేస్తున్నందున పదయినా అష్టగ్రహకూటమి ఎన్నికల రంగంలో ఉందేమోగాని ఖగోళ రంగంలో లేదని కొందరు వ్యాఖ్యానించారు- నగరంలో మూడు దినాలుగా పూజలు, హోమాలు అనేకచోట్ల నడిచాయి. ఆది, సోమ వారాలలో బీదలకు విరివిగా అన్నదానాలు సాగాయి. అనేకమంది ఇండ్లలోకూడ గ్రహశాంతికి జపహోమాలుచేయించుకున్నారు.

మజ్దాసులో

దుష్పరిణామాలు లేకుండానే అష్టగ్రహ కూటమి వెళ్ళిపోయినందుకు మజ్దాసు పౌరులు సంతోషం వ్యక్తపరిచారు. నేటి ఉదయం మాత్రము చాలమంది నిద్రలేస్తూ తాము బ్రతికి ఉన్నామా లేదా అని తమను తాము గిల్లుకొని పరీక్షించుకున్నారట. గ్రహశాంతికి సాగిన పూజాదికాలన్నీ నేటి సాయంత్రంతో ముగిశాయి. యీ పూజాదికాలవల్లనే దుష్ఫలితాలు కలుగలేదా అనేది ఇంకా వివాదాస్పదంగానే ఉంది.

నిన్న మకరసంక్రాంతినాడు రామేశ్వరంలో సముద్రస్నానం చేయడానికి ఎప్పటిలాగా భక్తులు రాలేదు. మబ్బులుపట్టి ఉండడమేఇందుకు కారణమని మధురనుండి వచ్చినవార్త తెల్పుతున్నది. మధురమీనాక్షి దేవాలయంలో పూజలుసాగాయి. రామ్నాడుకు 7 మైళ్ళ దూరానగల దేవిపట్నం వద్ద శృంగేరి జగద్గురు శ్రీ శంకరాచార్యుల ఆధ్వర్యాన 9 రోజులుసాగిన నవగ్రహపూజ నిన్నటితో ముగిసి 108 మంది ఋత్విక్కులు అవభృథ స్నానం చేశారు. తాము అమావాస్య సందర్భంగా రామేశ్వరం వెళ్ళాల్సిన స్పెషల్ రైలు ప్రయాణీకులు లేవందున నిన్న రద్దుచేయబడింది.

అంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండర్ నోటీసు

దిగువ వాటికి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:-

1. రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సులపై ప్రకటనలు చేయుట:
   (ఎ) హైద్రాబాద్ మరియు సికింద్రాబాద్ నగరములు.
   (బి) తెలంగాణ డివిజన్ (సి) కృష్ణా డివిజన్
   (డి) పశ్చిమ గోదావరి డివిజన్ (ఇ) గుంటూరు డివిజన్.
2. బస్ స్టేషన్స్ మరియు పెట్టర్లపద్ద ప్రకటనలు చేయుట;
   (ఎ) హైద్రాబాద్ మరియు సికింద్రాబాద్ నగరములు
   (బి) తెలంగాణ డివిజన్ మరియు (సి) విజయవాడ.
3. క్యాటరింగ్ కంట్రాక్టు:
   (ఎ) సిటి బస్ స్టేషన్ (బి) నిజామాబాద్ (సి) కరీంనగర్
   (డి) సంగారెడ్డి (ఇ) వనపర్తి (ఎఫ్) విజయవాడలలో రిఫ్రెష్‌మెంట్ రూమ్స్ మరియు (జి) బస్ స్టాండ్ వద్ద టి స్టాల్.
4. బుక్ స్టాల్స్:
   (సి) సిటి బస్ స్టేషన్ (బి) వనపర్తి (సి) మెదక్ (డి) సిద్దిపేట (ఇ) హన్మకొండ (ఎఫ్) కరీంనగర్ (జి) సంగారెడ్డి పాచ్. విజయవాడ.
5. పాన్‌షాప్
6. పూల దుకాణం } విజయవాడ బస్ స్టాండ్ వద్ద
7. పండ్ల దుకాణం

టెండర్లు 2-3-1962 లోపున ఈ కార్యాలయమునకు చేరవలెను. టెండర్ ఫారంతో పూర్తి వివరములను నిర్ణీత రుసుము చెల్లించి దిగువ సంతకము చేసిన వారి కార్యాలయంనుండి పొందవచ్చును.

ముషీరాబాద్
హైద్రాబాద్.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

9-2-62 శుక్రవారం నుండి విడుదల

ఇంపైన పాటలు, వినోదముతో ప్రేక్షకుల నాకర్షించు చిత్రం

లైట్ ఆఫ్ ఏషియా ఫిల్మ్స్

మాయ

తా: దేవానంద్, మాలాసిన్హా, జయంత్, లలితాపావర్, ముబారక్, ఆగ, సుందర్, హెలెన్, సుధీష్.

నిర్మాత, దర్శకుడు: డి. డి. క్యాప్రిన్ — సంగీతం: సలీల్ చౌదరి

లిబర్టీ ప్రకాష్ ? ? ?

హైదరాబాద్ మంగల్‌హాట్-హైద్రాబాద్ సికింద్రాబాద్

— రూపం పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M. A for the Golkonda Publications Ltd Golkonda Printing press Hyderabad A P